ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 4 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 326 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చేతిలో కెమెరా.. ముందు సింహం.. ప్రధాని మోదీ సఫారీ..



# తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలొద్దు

-ఎన్డీయే భాగస్వామిగా వేగంగా అనుమతులు ఇప్పించండి
-అప్పటి వరకూ ఏపీ ప్రాజెక్టులపై అభ్యంతరాలు తెలుపుతాం
-ఏపీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
-గోదావరిలో నికర జలాల కేటాయింపులు జరగనప్పుడు
-అదనపు జలాలను వినియోగించుకుంటామనడం సరికాదు
-లెక్కలు తేలేది పూర్తిస్థాయి కేటాయింపులు జరిగిన తర్వాతే..
-గతంలో జరిగిన పొరపాటు వల్ల తెలంగాణకు అన్యాయం
-గోదావరిలో తెలంగాణ నికర వాటా తేల్చాల్సిందే: సీఎం
-పాలమూరు, సీతారామ, సమ్మక్క బ్యారేజీకి అనుమతులివ్వండి
-కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధ వాటా కేటాయించండి
-కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి వినతి





**న్యూఢిల్లీ, మార్చి 3 (అక్షరం న్యూస్):**
"తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ఏపీ సర్కారు కేంద్రంతో మాట్లాడి తెలంగాణ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇప్పించాలి. తెలంగాణకు నీటి కేటాయింపులు జరగకుండా, రాష్ట్ర ప్రాజెక్టుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉన్నంత వరకూ వరద జలాలపై ఏపీ ప్రాజెక్టులకు అభ్యంతరం తెలుపుతాం. ఈ విషయంలో ఎటువంటి శషబిషలకు తావులేదు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోదావరిపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుమతులన్నీ వచ్చిన తర్వాత మిగతా వాటిపై ఏ నిర్ణయం తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులన్నీ వచ్చిన తర్వాతే ఏపీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి,

## ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

### కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం



**న్యూఢిల్లీ, మార్చి 3 (అక్షరం న్యూస్):**
కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,

## అభయారణ్యంలో ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మార్చి 3 (అక్షరం న్యూస్):**
తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది.



## 14 వేల అంగన్‌వాడీ పోస్టులకు ముహూర్తం ఫిక్స్

### మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్, మార్చి 3 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క గుడ్‌న్యూస్ చెప్పారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్ష మందితో సభ నిర్వహిస్తామని తెలిపారు.






## అయోధ్యపై దాడికి కుట్ర

### పాక్ ఉగ్రవాది అరెస్ట్

ఫరీదాబాద్ హర్యానా: ఆయోధ్య రామమందిరంపై ఉగ్రదాడి జరిపే కుట్రను పోలీసులు భగ్నం చేశారు.. విశ్వసనీయ సమాచారంలో సెంట్రల్ ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్టీఎఫ్ , గుజరాత్ ఎటిఎస్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి హర్యానాలోని ఫరీదాబాద్?లో ఉగ్రవాది, 19 ఏళ్ల వయసున్న అబ్దుల్ రహమాన్ ని అరెస్ట్ చేసి గుజరాత్?కు తరలించారు. నిందితుడు యూపీకి చెందినవారిగా గుర్తించారు. అతని దగ్గర నుంచి రెండు హ్యాండ్ గ్రేనేడ్లు, రాడికల్ మెటీరియల్?ను స్వాధీనం చేసుకున్నారు.



## రంగంలోకి మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్, మార్చి 3 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో



## నల్లగొండలో పీఆర్‌టీయూ కరీంనగర్‌లో బీజేపీ



-కరీంనగర్ స్థానంలో మొదటి ప్రాధాన్య ఓట్లతోనే గెలుపొందిన బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య
-2వ స్థానంలో పీఆర్‌టీయూ అభ్యర్థి మహేందర్‌రెడ్డి
-నల్లగొండ స్థానంలో పింగిళి శ్రీపాల్‌రెడ్డి విజయం
-రెండో ప్రాధాన్య ఓట్లతో గెలిచిన పీఆర్‌టీయూ నేత
-చివరిదాకా పోటీనిచ్చిన యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి
-19వ రౌండ్‌లో నర్సిరెడ్డి ఎలిమినేషన్‌తో ఫలితం
-బీసీలు బలపరిచిన పూల రవీందర్‌కు 4వ స్థానం

# తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలొద్దు

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. అనంతరం, మీడియాతో మాట్లాడారు. ఇటీవలే ప్రధాని మోదీని కలిసి గోదావరిపై ప్రాజెక్టులు, జలాల అనుసంధానం తదితర అంశాలపై వివరించాననే విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. "కృష్ణా నదీ పరీవాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే 30 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అందుకే, కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలి" అని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని కోరారు. తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తర్వాతే గోదావరిపై ఏపీ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కేఆర్ఎంబీ పక్షపాత ధోరణితో ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటిని కేటాయించిందని, ఫలితంగా, అనేక సంవత్సరాలుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం తమకు కేటాయించిన మొత్తానికి మించి నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. ఇకపై ఏపీ తనకు కేటాయించిన వాటాకు మించి కృష్ణా నీటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని పునరుద్ఘాటించారు. "పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించాం. అయినా, అనుమతులు ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు. అలాగే, సీతారామ ఎత్తిపోతలు, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు కూడా అనుమతులు ఇవ్వలేదు. కానీ, న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారు. సీతారామ, సమ్మక్క సాగర్‌లకు సీడబ్ల్యూసీ, సాంకేతిక సలహా మండలి అనుమతులు ఇప్పించాలి" అని కోరారు. పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల పథకానికి రూపకల్పన చేసిందని, దీనికి సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ అనుమతుల్లేవని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్లోనూ దీనిపై ఎటువంటి చర్చ జరగలేదని గుర్తు చేశారు. గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి తేల్చి చెప్పారు. పాలమూరు, సీతారామ, మొడికుంటవాగు, చనాఖా కొరటా, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు ఏఐబీపీ కింద ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

### అదనపు జలాలను వాడుకుంటామనడం సరికాదు

సమ్మక్క సాగర్, సీతారామ సహా ఇతర ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదని, అలాంటప్పుడు గోదావరిలో అదనపు నీళ్లున్నాయని, సముద్రంలో కలిసే ఆ నీళ్లను ఉపయోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ చెప్పడం సరికాదని సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. "తెలంగాణలో శాశ్వత ప్రాజెక్టులకు పూర్తిస్థాయి కేటాయింపులు జరిగిన తర్వాతే.. వరద జలాలు ఉన్నాయా? లేదా అనేది లెక్క తేలుతుంది. గోదావరిపై నిర్మిస్తున్న తెలంగాణ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాతే ఇతర ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. సమ్మక్క బరాజ్, సీతారామ ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ తుది అనుమతి రాలేదు. వాటిపై ఏపీ అభ్యంతరాలు చెబుతోంది. సముద్రంలో కలుస్తున్న గోదావరి వరద జలాలను బనకచర్ల ద్వారా కృష్ణా బేసిన్‌కు తరలిస్తామని చెబుతోంది. అలాంటప్పుడు తెలంగాణ ప్రాజెక్టులపై ఎందుకు అభ్యంతరాలు చెబుతోంది" అని ప్రశ్నించారు. గతంలో జరిగిన పొరపాటు కారణంగా కృష్ణా జలాల్లోని 811 టీఎంసీల్లో ఏపీ 512 టీఎంసీలు వినియోగిస్తుంటే.. తెలంగాణ కేవలం 299 టీఎంసీలకే పరిమితమైందని, తెలంగాణ ప్రాజెక్టులు పూర్తికాకపోవడమే దీనికి ప్రధాన కారణమని చెప్పారు. గోదావరి వరద జలాల లెక్క తేలిన తర్వాత తమ ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ డీపీఆర్‌లు ఇవ్వాలని, వాటిపై చర్చ జరిపి తమ అభ్యంతరాలను చెబుతామని తెలిపారు. కృష్ణా నది విషయంలో ఏ సమస్యనైతే ఎదుర్కొంటున్నామో, అలాంటి సమస్యనే గోదావరి విషయంలోనూ ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు.

### నేటి నుంచి మీనాక్షి సమీక్షలు

హైదరాబాద్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పరిస్థితిపై అవగాహన, పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసేందుకు మంగళవారం నుంచి లోక్ సభ నియోజకవర్గాల వారీగా పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గాంధీభవన్‌లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మెదక్, సాయంత్రం 5 గంటలకు మల్కాజ్‌గిరి నాయకులతో ఆమె భేటీ కానున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి నేతలతో భేటీ కానున్నారు.

### ఏపీకి అడ్డుకట్ట వేయాలి: మంత్రి ఉత్తమ్

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, నీటి తరలింపుపై కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరామని, తప్పకుండా జోక్యం చేసుకుంటామని సీఆర్ పాటిల్ హామీ ఇచ్చారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. సాగర్ కుడి కాల్వ ద్వారా ఏపీ తీసుకెళుతున్న 10 వేల క్యూసెక్కుల నీటిని 5 వేల క్యూసెక్కులకు తగ్గించాలని కోరామని, ఇందుకు కూడా అంగీకరించారని తెలిపారు. "బనకచర్ల ప్రాజెక్టు కోసం ఏపీ సీఎం చంద్రబాబు ప్రతిపాదన పెట్టారు. దానిపై మేం అభ్యంతరం తెలిపాం. ప్రాజెక్టుపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మాకు ఫీజిబులిటీ, డీపీఆర్ వంటివేమీ రాలేదని, ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి తెలిపారు" అని వివరించారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణకే ఎక్కువ వాటా ఉండాలని కోరామని, పాలమూరు, సీతారామ, సమ్మక్క సాగర్ నీటి కేటాయింపులను త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. కాళేశ్వరం బరాజ్‌లు కుప్పకూలడానికి సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ జరుగుతోందని, దీనిపై త్వరగా నివేదిక తమకు ఇవ్వాలని కోరామని, దాని ఆధారంగానే ముందుకు వెళ్లాలని నిర్ణయించామని స్పష్టం చేశామని వివరించారు. అన్నింటికీ కేంద్రం మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## 14 వేల అంగన్‌వాడీ పోస్టులకు

# ముహూర్తం ఫిక్స్

ఇదే రోజు 14,236 అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. మొత్తం పోస్టుల్లో అంగన్‌వాడీ టీచర్ పోస్టులు 6,399, హెల్పర్ పోస్టులు 7,837 ఉన్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై శనివారం మంత్రి సీతక్క సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

మార్చి 8న పరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందిస్తామని, పలు రాష్ట్రాల్లో చేపట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. కాగా అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు కనీసం ఇంటర్ పాసై ఉండాలన్న నిబంధన ఈసారి ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. అలాగే ఈ పోస్టుల భర్తీకి వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లు నిండిన వివాహిత మహిళలు మాత్రమే అర్హులు. నోటిఫికేషన్ వచ్చాక ఆసక్తి కలిగిన వివాహిత మహిళలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

### తెలంగాణ లాసెట్ 2025 దరఖాస్తులు ప్రారంభం.. పరీక్ష ఎప్పుడంటే?

తెలంగాణ లా కోర్సుల్లో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నిర్వహించే లాసెట్‌కు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఆలస్యంగా ప్రారంభమయ్యింది. మార్చి 1వ తేదీన సాయంత్రం 4గంటల తర్వాత దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం ఆ రోజు మధ్యాహ్నం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకావాల్సి ఉండగా, ఉదయం నుంచే అభ్యర్థులు కంప్యూటర్ల ముందు పడిగాపులు కాశారు. దీంతో తొలిరోజు కేవలం 30 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. తెలంగాణ లాసెట్, పీజీఎల్‌సెట్ పరీక్షలు జూన్ 6వ తేదీన జరగనున్నాయి.

# నల్లగొండలో పీఆర్‌టీయూ కరీంనగర్‌లో బీజేపీ

కరీంనగర్/నల్లగొండ, మార్చి 3 (అక్షరం న్యూస్): రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో పీఆర్‌టీయూ, బీజేపీ సత్తా చాటాయి. కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ గెలుచుకోగా, నల్లగొండ–వరంగల్–ఖమ్మం ఎమ్మెల్సీ స్థానాన్ని పీఆర్‌టీయూ దక్కించుకుంది. కరీంనగర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్య ఓట్లతోనే ఘనవిజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, పీఆర్‌టీయూ బలపరిచిన అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిపై కొమురయ్య 5,777 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మరోవైపు నల్లగొండ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన హోరాహోరీ పోరులో పీఆర్‌టీయూ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి ద్వితీయ ప్రాధాన్య ఓట్లతో విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, సిటింగ్ ఎమ్మెల్సీ అయిన టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిపై గెలుపొందారు. మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓట్లు రాకపోవడంతో.. ద్వితీయ ప్రాధాన్య ఓట్లను లెక్కించారు.

అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు చివరికి.. రెండో స్థానంలో ఉన్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎలిమినేట్ చేసేదాకా కొనసాగింది. చివరి, 19వ రౌండ్ పూర్తయ్యాక శ్రీపాల్‌రెడ్డికి 13,969 ఓట్లు వచ్చాయి. కోటా ఓటు 11,821 దాటడంతో శ్రీపాల్‌రెడ్డి గెలుపొందినట్లు ప్రకటించారు.

### ఆద్యంతం ఇద్దరి మధ్యే పోటీ..

కౌంటింగ్ ప్రారంభమైనప్పటినుంచి ముగిసేంతవరకు శ్రీపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి మధ్యనే పోటీ నడిచింది. ఈ ఎమ్మెల్సీ స్థానానికి ఫిబ్రవరి 27న ఎన్నిక నిర్వహించగా మొత్తం 25,197 ఓట్లకుగాను 24,135 ఓట్లు పోలయ్యాయి. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టేట్ వేర్‌హౌసింగ్ గోదాము వద్ద ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఇందులో 494 ఓట్లు చెల్లకుండా పోగా, 23,641 ఓట్లను లెక్కించారు. అభ్యర్థి గెలవడానికి 11,821 ఓట్లను కోటా ఓటుగా నిర్ధారించారు. సాయంత్రం 3.40కు మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తికాగా.. ఇందులో పీఆర్‌టీయూటీఎస్ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి 6,035 ఓట్ల ఆధిక్యంలో నిలిచారు. టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి 4,820 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలవగా, పీసీసీ అధికార ప్రతినిధి, టీపీఆర్‌టీయూ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి 4,437 ఓట్లు సాధించి మూడో స్థానం పొందారు. ఇక బీసీ, బహుజన జేఏసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు 3,115 ఓట్లు, బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డికి 2289 ఓట్లు, బీసీ నినాదంతోనే బరిలో నిలిచిన మరో అభ్యర్థి ఎస్.సుందర్‌రాజ్‌కు 2,040 ఓట్లు వచ్చాయి. దీంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లను లెక్కింపు చేపట్టారు. అవరోహణ క్రమంలో ఒక్కో అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ.. వారి బ్యాలెట్లలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లను పోటీలో ఉన్న మిగిలిన అభ్యర్థులకు కలుపుతూ లెక్కింపు చేపట్టారు. అన్ని రౌండ్లలోనూ పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి ఆధిక్యం కొనసాగుతూ వచ్చింది. 16వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి ఎలిమినేట్ కాగా, 17వ రౌండ్‌లో పూల రవీందర్, 18వ రౌండ్‌లో హర్షవర్ధన్‌రెడ్డి ఎలిమినేట్ అయ్యారు. అప్పటికి శ్రీపాల్‌రెడ్డి 11,099 ఓట్లకు చేరగా, నర్సిరెడ్డి 8,448 ఓట్లకు చేరారు. శ్రీపాల్‌రెడ్డి గెలవడానికి ఇంకా 722ఓట్లు రావాల్సి ఉండడంతో రెండో స్థానంలో ఉన్న నర్సిరెడ్డిని కూడా ఎలిమినేట్ చేసి లెక్కించారు.

### కరీంనగర్ స్థానంలో బీజేపీ హవా..

కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ స్థానం నుంచి రాజకీయ పార్టీల్లో బీజేపీ మాత్రమే అభ్యర్థిని పోటీలో నిలపగా.. మిగతా పార్టీలు పోటీకి దూరంగా ఉన్నాయి. నియోజకవర్గంలో మొత్తం 27,088 మంది ఓటర్లు ఉండగా, 25,041 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 73 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం పోలైన ఓట్లలో 897 ఓట్లు చెల్లకుండా పోయాయి. 24,144 ఓట్లు చెల్లుబాటు కాగా, అభ్యర్థి గెలుపొందడానికి 12,081 ఓట్లను కోటా ఓటుగా నిర్ధారించారు. కాగా, బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులోనే కోటా ఓటుకు మించి ఓట్లు సాధించి గెలుపొందారు. కొమురయ్యకు 12,959 ఓట్లు రాగా ఆయన సమీప పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి 7182 ఓట్లు వచ్చాయి. అశోక్‌కుమార్‌కు 2,621 ఓట్లతో మూడో స్థానంలో, సిటింగ్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి 428ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. కాగా, కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్లు ఎక్కువగా పోలవడానికి కారణం ఓటింగ్‌పై అవగాహన కల్పించక పోవడమేనని పలువురు స్వతంత్ర అభ్యర్థులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టిన అంబేద్కర్ స్టేడియంలో వారు ఆందోళనకు దిగారు. ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికలను రద్దు చేసి తిరిగి పోలింగ్ నిర్వహించాలని కోరారు.

### కొనసాగుతున్న పట్టభద్రుల ఓట్ల లెక్కింపు

కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఓట్లను లెక్కించేందుకు 21టేబుళ్లను ఏర్పాటు చేశారు. పట్టభద్రుల స్థానంలో 56 మంది అభ్యర్థులు పోటీ చేయగా.. మొత్తం 2,50,106ఓట్లు పోలయ్యాయి. వీటి నుంచి చెల్లిన, చెల్లని ఓట్లను వేరు చేసే ప్రక్రియ సోమవారం రాత్రి వరకూ పూర్తికాలేదు. 25 ఓట్లకు ఒకటి చొప్పున కట్టలు కట్టి, ఆ తర్వాత ఓట్లను లెక్కిస్తారు. కట్టలు కట్టే ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం వరకు పూర్తయ్యే అవకాశముందని, ఆ తర్వాత నుంచే ఓట్ల లెక్కింపు ప్రారంభం కావచ్చని అంచనా వేస్తున్నారు. చెల్లని ఓట్లు పెద్దసంఖ్యలో కనిపిస్తుండడంతో వాటితో ఫలితాలు తారుమారయ్యే అవకాశముంటుందని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

# రంగంలోకి మీనాక్షి నటరాజన్

మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు.

ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు.

ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.

## ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్

# సంచలన ఆరోపణలు

పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు.

అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు.

## అభయారణ్యంలో ఎలివేటెడ్ కారిడార్‌కు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ప్రాజెక్ట్ వివరాలు..
హైదరాబాద్ టు శ్రీశైలం రోడ్ వయా నల్లమల ఫారెస్ట్
మొత్తం 62 కిలోమీటర్ల మేర అభయారణ్యంలో 30 అడుగుల ఎత్తులో ఈ కారిడార్ నిర్మించనున్నారు.
ఈ రహదారి నిర్మాణానికి రూ.7,700 కోట్ల ఖర్చవుతుందని అంచనా
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి శ్రీశైలం వరకు కారిడార్ వెళుంది.
శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో ప్రత్యేక ఆకర్షణగా ఐకానిక్ వంతెనను కూడా నిర్మించనున్నారు.
ప్రాజెక్టు నిర్మాణానికి 370 ఎకరాల భూమి అవసరం.
వన్యప్రాణులకు ఇబ్బందులు లేకుండా.. వృక్ష సంపదకు నష్టం కలుగకుండా భూసేకరణకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.
ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తయి.. అందుబాటులోకి వస్తే.. ప్రయాణ ఇబ్బందులు దూరం
ప్రస్తుతం రాత్రి వేళల్లో అభయారణ్యంలో వాహనాలపై నిషేధం ఉంది. 30 అడుగుల ఎత్తులో ఉండే కారిడార్ వల్ల.. ఆ నిషేధాన్ని ఎత్తివేయవచ్చు.
30 అడుగుల ఎత్తులో కారిడార్ ఉండడం వల్ల.. వన్యప్రాణులకు రోడ్డు ప్రమాదాల నుంచి భద్రత కలుగుతుంది.
ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాంతం రవాణా, పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.
రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఫ్లైఓవర్ మధ్యలో వాహనాలు ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ సూచించింది. లైటింగ్ అధికంగా ఉంటే వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. మొత్తంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేవాళ్లతో పాటు, ఏపీకి వెళ్లేవాళ్లకు కూడా ఈ కారిడార్ వల్ల సమయం కలిసి వస్తుంది.

## చేతిలో కెమెరా.. ముందు సింహం..

# ప్రధాని మోదీ సఫారీ..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్‌కు ప్రధాని మోదీ చేరుకున్నారు. రాత్రి విశ్రాంతి తర్వాత సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్ళారు. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు.

### మోదీకి ఎదురొచ్చిన సింహాలు..

ప్రధాని మోదీ సఫారీలో వెళ్తుండగా నేషనల్ పార్క్‌లో సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ కనిపించాయి. ఆ దృశ్యాలను తన చేతిలోని కెమెరాలో బంధింస్తూ ముందుకు సాగారు. మధ్యలో ఒకచోట జీపు ఆపించి ప్రధానమంత్రి పలాష్ పువ్వులు కోశారు. వసంతకాలంలో మాత్రమే ఈ పువ్వులు విరబూస్తాయి. ఈ విశేషాలను చెప్తూ వన్యప్రాణులను సంరక్షించి, వాటి వైవిధ్యాన్ని కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### జాతి భవిష్యత్తు మీ చేతుల్లోనే..

ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 'ఈ రోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం' అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యులు అవ్వాల్సిన అవసరం ప్రధాని పేర్కొన్నారు. ఈ జాతుల భవిష్యత్తును రక్షించండి. వన్యప్రాణులను కాపాడటంలో భారతదేశం చేస్తున్న కృషిని చూసి గర్విస్తున్నట్లు తెలిపారు.

### ప్రాజెక్ట్ లయన్ కోసం.. రూ.2900 కోట్లు..

గిర్ జాతీయ ఉద్యానవనంలో ఆసియా సింహాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2900 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధి ద్వారా ఆసియా సింహాల సంరక్షణ పనులు జరుగుతాయి. ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్‌లోనే ఉన్నాయి. ఇవి 9 జిల్లాల్లోని 53 తాలూకాల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియాలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' కూడా నిర్మిస్తున్నారు. అలాగే, వన్యప్రాణులను ట్రాక్ చేయడానికి గిర్ నేషనల్ పార్క్‌లో ఒక పర్యవేక్షణ కేంద్రం, ఆసుపత్రిని నిర్మించారు.

లయన్ సఫారీ ఆస్వాదించాక జాతీయ వన్యప్రాణి బోర్డు (%చీదీఔ%) ఏడవ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. జాతీయ వన్యప్రాణి బోర్డులో %జఱా%, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, %చీ+ూ% ప్రతినిధులు, వన్యప్రాణి అధికారులు, రాష్ట్ర కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం తర్వాత, ప్రధాని మోదీ గిర్ జాతీయ ఉద్యానవన మహిళా ఉద్యోగులతో కూడా సమావేశమయ్యారు.

## హైదరాబాదులో మేధాపాట్కర్.. అడ్డుకున్న పోలీసులు..

హైదరాబాద్: సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ హైదరాబాద్ లో ప్రత్యక్షమయ్యారు. చాదర్ ఘాట్‌లో ఒక ఇంటికి వచ్చారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆమె ఉన్న ఇంటి వద్దకు వచ్చారు. అయితే ఆమె మూసి సుందరీకరణ ప్రాంతానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా సమాచారం. ఈ క్రమంలో పోలీసులు మేధాపాట్కర్‌ను అదుపులోకి తీసుకొని పంపించివేశారు. తాను తన ఫ్రెండ్స్ ఇంటికి మాత్రమే వచ్చానని మేధాపాట్కర్ చెప్పినా పోలీసులు వినలేదు. ఈ ప్రాంతంలో ఉండవద్దంటూ ఆమెను పోలీసులు పంపించి వేశారు.

కాగా సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ సోమవారం హైదరాబాద్‌కు వచ్చారు. మూసీ సుందరీకరణ ప్రాంతానికి ఆమె వెళ్లనున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు మేధాపాట్కర్ ఉండే ప్రాంతానికి వెళ్లారు. ఆమెను అదుపులోకి తీసుకుని అనేక ప్రశ్నలు వేశారు. ఈ ప్రాంతంలో ఎవరూ ఉండకూడదని వెళ్లిపోవాలన్నారు. కాగా నర్మదా బచావో అనే నినాదంతో మేధాపాట్కర్ ఓ పర్యావరణ ఉద్యమాన్ని చేపట్టారు. ఆ ఉద్యమంలో భాగంగా ఆమె హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# కనీస వేతన జీవోల సాధనకై జరిగే ధర్నాలను విజయవంతం చేయండి

**జ్యోతి నగర్ ఎంపీటీసీ మార్చ్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం 26000/- రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2025 మార్చి 1 -7 వరకు రాష్ట్రంలో జరుగుతున్న క్యాంపెయిన్ లో భాగంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 ముందు నిర్వహించిన గేటు మీటింగ్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుండి 2012 మధ్య సవరణలు చేశారని,చివరిసారి టిఆర్ఎస్ ప్రభుత్వం 2021 లో కొన్ని జీవోలను సవరించిందని, కానీ అది అమలుకు నోచుకోలేదన్నారు.5 సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జీవోలు 12 సంవత్సరాల కాలం గడిచిన సవరించలేదని, గత టీఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా పారిశ్రామిక యజమానులకు లాభాలు పెంచడం కోసం మాత్రమే పనిచేస్తున్నాయని, కార్మికుల వేతనాలు మాత్రం పెంచలేదని, యజమానులకు వేల కోట్ల లాభాలు అర్జించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచాల్సిన తరుణంలో, జీవోల సవరణ పేరుతో తగ్గించి తన వర్గ నైజాన్ని చాటుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చెప్పు చేతుల్లో ఉండే ఐఎన్టియుసి నాయకులు జనక్ ప్రసాద్ చైర్మెన్ గా కనీస వేతనాల సలహా మండలి బోర్డు ఏర్పాటు చేశారని,కనీస వేతనాల సలహామండల్లో పోరాడే సిఐటియు కు ప్రాతినిధ్యం కల్పించకుండా, కేవలం కాంగ్రెస్ వారికి మాత్రమే అవకాశం కల్పించారని, మిగతా కార్మిక సంఘాలకు ఎవరికి ప్రాతినిధ్యం కల్పించలేదని, రాబోయే ఎప్రిల్ లోగా కనీస వేతనం 26,000/- అమలు అయ్యే విధంగా జనప్రసాద్ చైర్మన్ గా ఉన్న కనీస వేతన సలహా మండలి నిర్ణయం తీసుకొని ప్రకటించాలని, లేనియెడల కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

అలాగే ఇప్పటికైనా కనీస వేతనాల సలహామండలిలో మిగతా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ 2025 మార్చి 6 న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేసి వినతి పత్రాలు ఇవ్వాలని, అలాగే మార్చి 7న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జరిగే ధర్నాకు రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులు అందరూ హాజరై ధర్నాను విజయవంతం చేసి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి,మన కనీస వేతనాలను సాధించుకునేందుకు కార్మికులందరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గేట్ మీటింగ్లో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వి కుమారస్వామి, ఏ ముత్యంరావు, ఎన్ బిక్షపతి,ఎం రామాచారి,%=×ఔఖ% అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్,కే రాజ్ కుమార్, చంద్రమౌళి, ఏ శంకర్, నారాయణ,కనకయ్య, అజయ్, విజయ్, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, శంకర్,నారాయణ రెడ్డి , శ్రీనివాస్, రాజయ్య, రవి, నరేష్ మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరుణ చూపిన కరీంనగర్ కిట్టి పార్టీ మహిళలు..!

## - నిరుపేద యువతి వివాహానికి చేయూత

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన నిరుపేద తాళ్ళపెల్లి కరుణ వివాహానికి, శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ పిలుపు మేరకు కరీంనగర్లోని మహిళా ఫ్రెండ్స్ కట్టి పార్టీ సభ్యురాలు చేయూత నివ్వడానికి ముందుకు వచ్చారు. జోగయ్య,జయ దంపతుల కూతురు కరుణకు వివాహం చేయడానికి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా, కుటుంబ పరిస్థితి గమనించిన ఓ యువకుడు పైసా కట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకోవడానికి ముందుకు వచ్చాడు. కానీ పెళ్లికూతురుని చేయడానికి, మిగితా పెళ్లి ఖర్చులను సమకూర్చుకోవడానికి తల్లిదండ్రులు చేతిలో చిల్లి గవ్వలేక మానసిక ఆందోళన చెందుతున్నారు. విషయం తెలిసిన గోలివాడ చంద్రకళ స్పందించి, పేదింటి యువతి వివాహానికి దాతలు ముందుకు రావాలని సోషల్ మీడియా ద్వారా కోరారు. దీంతో కరీంనగర్ కు చెందిన మహిళా కిట్టి పార్టీ సభ్యురాల్లు స్పందించారు. ఈ నెల 12న పెళ్లి చేసుకోబోతున్న కరుణకు, మహిళా కిట్టీ పార్టీ సభ్యులు రూ.20వేల విలువగల పెళ్లి బట్టలతోపాటు బోల్లు, పసుపు కుంకుమ సారే, మెట్టెలు కోసం అరతులం వెండీ అందించి వారి మానవతా హృదయాన్ని చాటుకున్నారు. అలాగే అన్నపూర్ణ కాలనీలో నీవాసం ఉండే కిష్ణవేణీ కూడా స్పందించి రూ.5,000తో పెళ్లి చీరలు, బట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, కొండు రమదేవి, కటుకూరి శాంతితోపాటు కరింనగర్ కిట్టీ పార్టీ సభ్యురాళ్ళు నాళ్ళ విజయలక్ష్మి, రావికంటి భాగ్యలక్ష్మి, బాటపునూరి పద్మ, బొసెట్టి శ్రీదేవి, నాళ్ళ పద్మ, పెద్ద భవాని, పల్లెర్ల




విద్య, నాల్ల లత, వూటూరి జ్యోతి, గౌరిశెట్టి రుక్మిణి, సిరిపురం మంజుల, ఉప్పల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి ..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి..**

**వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు..**

**రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి..**


**యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్




మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం 03-03-2025న మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ , అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ , కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ కే శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు హాజరయ్యారు.మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్ణ, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా పింగళి శ్రీ పాల్ రెడ్డి గెలుపుతో విజయోత్సవం ..

## జిల్లా పిఆర్టియు ఉపాధ్యాయుల సంబరాలు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/మార్చి వైరా 3 (అక్షరంన్యూస్)**

ఎమ్మెల్సీగా పిఆర్టియు శ్రీపాల్ రెడ్డి గెలుపు... సోమవారం నల్గొండలో జరిగిన ఎమ్మెల్సీ కౌంటింగ్ లో పిఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి ఘనవిజయాన్ని సాధించారని ఖమ్మం జిల్లా పిఆర్టియు నాయకులు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కే సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు నరసింహారావు, కట్టా శేఖర్, బత్తుల వెంకటేశ్వర్లు, సురేష్, వెంకన్న, పాషా ,చౌదరి ,చారి, నరేందర్, శ్రీనివాసరావు ,శాంతా రెడ్డి ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు




**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మార్చి 03 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం సుందరయ్యనగర్ లోని నిరుపేద వివాహ కుటుంబానికి చెందిన దేవులపెల్లి స్వరూప కీ.శే. బాలయ్య గారి కూతురు ఆరాధ్య(మౌనిక) వివాహ సందర్భంగా స్థానిక 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా వధువు బంధువులు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, లింగంపెల్లి దేవయ్య మరియు వధువు బంధువులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కలెక్టరేట్ లో మార్చి 5 నుంచి ఉచితంగా భోజనం ...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

జిల్లా కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయాన్ని మార్చి 5వ తారీఖు నుంచి కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం , వివిధ పనుల కోసం సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టరేట్ కు వస్తున్నారనే అంశం దృష్టిలో ఉంచుకొని పని దినాలలో వారికి కలెక్టరేట్ క్యాంటీన్ నందు మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కల్పించాలని నిర్ణయించామని అన్నారు.

అన్నం, ఆకు కూర పప్పు, రోటి, పచ్చడి, 2 కూరలు, సాంబార్/రసం, పెరుగుతో మంచి భోజనం దివ్యాంగులకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ నందు ఉన్న వివిధ కార్యాలయాలకు కూపన్లు పంపడం జరుగుతుందని, 40 శాతం వైకల్యం గల దివ్యాంగులకు వీటిని జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఒక్కొక్క భోజనానికి 80 రూపాయల చొప్పున క్యాంటీన్ కు చెల్లించడం జరుగుతుందని, ప్రతిరోజు జారీ చేసిన కూపన్, దివ్యాంగుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసుకుంటామని, నెలకు ఒకసారి క్యాంటీన్ నిర్వాహకులకు బిల్లుల చెల్లింపు చేస్తామని అన్నారు. కలెక్టరేట్ కు వివిధ పనులపై వచ్చే దివ్యాంగులకు చక్రాల కుర్చీ సదుపాయం కల్పించేందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు ఇద్దరు సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ సూచించారు.

దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలియజేస్తూ కలెక్టరేట్ అన్ని విభాగాల ప్రవేశ మార్గాలలో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 5 నుండి దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం ప్రారంభమవుతుందని దివ్యాంగులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలి కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి




**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ :**

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిన నేపథ్యంలో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. గత 2020 సంవత్సరంలో రూ. వెయ్యి చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులకు అనుమతి లేని లేఔట్ లోని ఖాళీ ప్లాట్లను రెగ్యులర్ చేసుకోవడానికి ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఇచ్చిందన్నారు. కావున అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనుమతి లేని లేఔట్లలో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కానీ వాటిని కూడా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వారికి ప్రభుత్వం 25% రాయితీ ప్రకటించిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని మరిన్ని వివరాలకు 8247343521 లలో సంప్రదించాలన్నారు.

# ఉద్యానవన అధికారి ఎక్కడ..

రైతులకు సలహాలు, సూచనలు
అందించాల్సిన బాధ్యత శూన్యం..
మండల ఉద్యానవన శాఖ అధికారిని
రైతులకు అందుబాటులో ఉంచాలని కోరుతూ..
రైతులతో కలసి బిజెపి పార్టీ నాయకులు ప్రజావాణి లో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/మార్చి 3 (అక్షరంన్యూస్)

తల్లాడ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తల్లాడ మండల ఉద్యానవన రైతులు తరపున స్థానిక రైతులతో కలసి బిజెపి పార్టీ నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా భాజపా నాయకులు ఆ పతి వెంకట రామారావు మాట్లాడుతూ..
మండలంలో ఉద్యానవన రైతులకు సూచనలు సలహాలు లేక పలు ఇబ్బందులు పడుతున్నారని మండలంలో ఆరువేల ఎకరాల పైగా మిర్చి తోటలు వేస్తుంటే కనీసం పర్యవేక్షణ కరువైనదని అట్లాగే మామిడి తోటలు ఈ మండలంలో సుమారుగా రెండువేల ఎకరాల తోటలు కలవు ప్రస్తుత సీజన్లో మామిడి పూత ఆగక రైతులు నానా అవస్థలు పడి రకరకాల మందులు
పిచికారీ చేస్తూ ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారు కనీసం వారిని పట్టించుకునే అధికారి లేకపోవడం, మండలంలో కూరగాయల సాగు కూడా ప్రోత్సహించడం లేదు ప్రభుత్వం పామాయిల్ తోటలు పెంపు కోసం ఎన్నో రకాల రాయితీలు ఇస్తుంటే కనీస ప్రజలను చైతన్య పరచి తోటలు వేసే దిశలో ఉద్యానవన శాఖ అధికారి అసలు లేరు. తల్లాడ మండల ఉద్యానవన శాఖ అధికారి అయిన అలసత్వంతో ఈ మండలంలో ఉద్యానవన రైతులు కుదేలైపోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు పోతున్నారు.



మండలంలో రైతులను ప్రోత్సహించే నాధుడు కరువయ్యారు. ఆ శాఖ ద్వారా రైతులకు పలు సబ్సిడీలు రాయితీలు పరికరాలు ఉన్నాయి
కానీ మండలంలో ఏ ఒక్క రైతుకి అందిన పాపాన పోలేదు పూర్తిగా ఉద్యానవన శాఖ అధికారి మసిపూసి మారేడు కాయ చేస్తున్నారు.
కనీసం చరవానికి కూడా అందుబాటులో ఉండరు మేము ఈ వినతిని తాసిల్దారు కి ఇచ్చిన సందర్భంలో వారు అధికారి కి చరవాణిలో సంప్రదించగా కనీస సమాధానం రాలేదు వారి ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేదు ఉద్యానవన శాఖ అధికారి ఇలా ఉన్నది వారికి రైతుల పట్ల ప్రేమ ఉద్యానవన శాఖ నుంచి ఎన్నో రాయితీలు
ఎన్నో వ్యవసాయ పరికరాలు అందించాల్సిందిగా పోయి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారు. దాని వలన మండలంలో రైతాంగం తీవ్రస్థాయిలో నష్టానికి గురవుతున్నారు. కావున ఉద్యానవన శాఖ అధికారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.
తక్షణమే నూతన హార్టికల్చర్ ఆఫీసర్ నియమించి రైతులకు సహాయపడే విధంగా ఉండేటట్లు చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో అధికారిని నిరంతరం రైతులకు అందుబాటులో ఉండేంతవరకు రైతుల తరపున భాజపా
పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేజావత్ బాలాజీ నాయక్ వాడవల్లి నాగేశ్వరరావు తమ్మిశెట్టి కృష్ణ పెరిక కిరణ్ చల్ల నరేష్ ఎల్లంకి సుధాకర్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
ప్రజావాణి అర్జీల కంప్యూటర్ నమోదీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్..
ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్..









ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలించారు. దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయాలని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేంద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి, పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి తాటి రాములు సర్వే నెంబర్ 113 లో గిరిజనుడైన తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్ కు చెందిన సి.హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ మంజూరు చేయించి దివ్యాంగుల కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ మెప్మా అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వినయ్ కుమార్ తాను వంద శాతం దివ్యాంగుడినని, దివ్యాంగుల కోటలో తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం నివాసిని ఎన్. సుజాత ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు చదువుకున్నానని, కల్లూరు లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో స్వీపర్ పోస్ట్ ఖాళీగా ఉందని దివ్యాంగుల కోటాలో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఈ ఎన్.ఎస్.పి. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఈ ప్రజావాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు బీజేఎంసీ నాయకులు

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ : ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పాలనలో కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి అన్నారు. సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బీజేఎంసీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు కార్తీక్ రెడ్డిల సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, అనురాధ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ వైఫల్యం చెందిందని అన్నారు. అందుకే ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని, ఆ దిశగా బలోపేతానికి ప్రతి నాయకుడు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్, రవికుమార్, శాంతి నాయక్, వీరేందర్, సాయి, చందు, పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, కీర్తి కాంత్, మహేష్, జ్యోతి, మల్లీశ్వరి వినోద్, మాలిక్, మహేష్, మహేందర్, బాబురావు, శ్వేత, స్వరూప, భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి కోసం అయినవారి ప్రాణాలే తీసి..

రూ.100 కోట్ల భూమి విషయంలో తల్లితో కొడుకు గొడవ
భూమి పంచివ్వనందుకు ఆమెను కత్తితో పొడిచి హత్య
సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో దారుణం
5 గుంటల భూమి కోసం భర్తను చంపిన భార్య
ఆ భూమిని తన పేరిట రాయాలని భర్తకు వేధింపులు
మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇబ్రహీంబాద్‌లో
నిద్రిస్తున్న భర్తను కొడుకుతో కలిసి గొంతునులిమి హత్య







రామచంద్రాపురం, హన్వాడ, మార్చి 3 : అయినవారికన్నా ఆస్తిపాస్తులే ముఖ్యం.. అవసరమైతే ప్రాణాలు తీసేందుకు వెనుకాడం! రెండు వేర్వేరు ఘటనల్లో నిందితులు ఇలానే వ్యవహరించారు. చుక్కపడకుండా క్షణం ఉండలేని ఓ పుత్రరత్నం.. ఆస్తి పంచివ్వాలని, లేదంటే చంపేస్తానని కొన్నాళ్లుగా తల్లిదండ్రులను బెదిరిస్తూ అన్నంత పనీ చేశాడు! రాత్రి గదిలో నిద్రిస్తున్న కన్నతల్లిని కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపాడు. మరో ఘటనలో ఐదు గుంటల భూమిని తన పేరుమీద రాయాలని కొన్నాళ్లుగా భర్తను వేధిస్తున్న భార్య చివరికి అతడిని గొంతు పిసికి చంపేసింది. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ గ్రామానికి చెందిన నవారి మల్లారెడ్డి, రాధికా రెడ్డి (51) దంపతులకు ఇద్దరు కుమారులు. ఈ కుటుంబానికి తెల్లాపూర్‌లో రూ.100 కోట్ల విలువైన రెండెకరాల భూమి ఉన్నట్లు సమాచారం. పెద్ద కొడుకు సందీపరెడ్డి వివాహం గత ఏడాది నవంబరులో జరిపించారు. చిన్నకొడుకు కార్తీక్‌రెడ్డి (26) మద్యానికి బానిసగా మారాడు. ఆ మత్తులో తరచూ కుటుంబసభ్యులను వేధించేవాడు. తనకు ఆస్తి పంచి ఇవ్వాలని తల్లిదండ్రులతో గొడవపడేవాడు. మద్యం మాన్పించడానికి కార్తీక్‌రెడ్డిని కుటుంబసభ్యులు కోయంబత్తూరులోని డీ అడిక్షన్ కేంద్రంలో చేర్పించారు. అక్కడి నుంచి తిరిగొచ్చాక కూడా కార్తీక్‌రెడ్డి ప్రవర్తనలో మార్పు రాలేదు. మద్యం తాగడం, తల్లిదండ్రులను వేధించడం మానలేదు. ఆదివారం రాత్రి కూడా తల్లిదండ్రులతో గొడవపడ్డాడు.

వారిని చంపుతానని బెదిరించాడు. సోమవారం తెల్లవారుజామున తల్లిదండ్రులు నిద్రిస్తుండగా కత్తితో గదిలోకి ప్రవేశించి తల్లి రాధికపై కత్తితో దాడి చేశాడు. పొట్ట, వీపు సహా తొమ్మిది చోట్ల కత్తితో పొడిచాడు. అడ్డుకోబోయిన తండ్రిపైనా దాడికి పాల్పడ్డాడు. మల్లారెడ్డి, రాధిక అరుపులకు మరో గదిలో నిద్రిస్తున్న సందీపరెడ్డి రావడంతో కార్తీక్ అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన రాధికను కుటుంబసభ్యులు హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ఆమె మృతిచెందింది. తండ్రి మల్లారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనపై కేసు నమోదైంది. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన శ్రీనివాసగౌడ్ (47)కు భార్య లక్ష్మి ఉంది. తర్వాత జయమ్మను అతడు రెండో పెళ్లి చేసుకున్నాడు. నాలుగేళ్ల క్రితం జయమ్మను వదిలేసి మొదటి భార్య లక్ష్మి వద్దే ఉంటున్నాడు. శ్రీనివాసగౌడ్‌కు ఐదు గుంటల భూమి ఉంది. ఈ భూమి విషయంలో భార్యాభర్తల మధ్య 15 రోజులుగా గొడవ జరుగుతోంది. ఉన్న ఐదు గుంటలను తన పేరుమీద రాయాలని శ్రీనివాసను లక్ష్మి సతాయిస్తోంది. 'నువ్వు చేస్తే రైతుబీమా కింద నాకు రూ.5లక్షలు వస్తాయి' అని తిడుతోంది. ఆదివారం రాత్రి కూడా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అర్ధరాత్రి లక్ష్మి, తన కుమారుడి సహకారంతో నిద్రిస్తున్న భర్తను గొంతు నులిమి చంపేసింది. హతుడి సోదరుడు తిరుమలేశ్ ఘటనపై సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదైంది.

## కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



కరీంనగర్ అర్బన్, మార్చి 3: కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో కరీంనగర్‌కు చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు, త్వరలో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. నగరవ్యాప్తంగా నిలిచిన పనులు ప్రత్యేక శ్రద్ధతో పూర్తిచేస్తామన్నారు. సీఎంఏ గ్రాంట్ నిధులు రావాల్సి ఉన్నాయని, వాటిని వినియోగించి పనులు చేపడతామని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్లు ఆకుల నర్మద నర్సన్న, ఆకుల పద్మ ప్రకాష్, మల్లికార్జున రాజేందర్, కోటగిరి భూమాగౌడ్, నేతికుంట యాదయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్, మాచర్ల ప్రసాద్, పిట్టల శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10 వేలు లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన సబ్‌రిజిస్ట్రార్, డీఈఈ

ఖిల్లా(నిజామాబాద్), హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : లంచం తీసుకుంటూ నిజామాబాద్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్-2 సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న చెన్నమాధవాని శ్రీరామరాజు, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఈఈ సోమవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. నిజామాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి తాను కొనుగోలు చేసిన స్థలాన్ని తన పేరిట మార్చే విషయమై ఇటీవల సబ్‌రిజిస్ట్రార్ శ్రీరామరాజును కలిశాడు. అందుకుగాను తనకు రూ. 10 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో ఆ వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో శ్రీరామరాజుకు రూ. 10వేల లంచం ఇస్తుండగా.. ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్.. శ్రీరామరాజుతో పాటు ఆయన వద్ద సహాయకుడిగా పనిచేస్తున్న రంగ్‌సింగ్ వెంకటరావ్‌ను కూడా అరెస్టు చేశారు.

జీహెచ్ఎంసీ డివిజన్2 నాణ్యత నియంత్రణ విభాగంలో ఎ. దశరథ్ ముదిరాజ్ డిప్యూటీ ఈఈగా విధులు నిర్వహిస్తున్నారు. బాధితుడి ఫైల్‌ను క్లియర్ చేసి పై అధికారులకు పంపాలంటే రూ. 20 వేల లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో రూ. 10 వేలు తీసుకున్నారు. మిగిలిన రూ. 10 వేలూ ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బా?ధితుడు ఏసీబీ అధికారులకు సమాచారమందించారు. బా?ధితుడి నుంచి మిగిలిన రూ.10 వేల లంచం సోమవారం తీసుకుంటుండగా కాపు కాసిన ఏసీబీ అధికారులు దశరథ్‌ను పట్టుకున్నారు.

# దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద సీతారామ





## ప్రాజెక్ట్ పనులు పంప్ హౌస్ పరిశీలించిన.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం గ్రామ వద్ద గల దుమ్ముగూడెం ఆనకట్టను అశ్వాపురం మండలంలో బీజీ కొత్తూరు గ్రామ వద్ద సీతారాం ప్రాజెక్టు పంపు పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ..కృష్ణా జలాల పంపిణీ లో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు గా ఉంది......తెలంగాణ కు నీటి కేటాయింపులు పై కేంద్ర జలశక్తి మంత్రి నీ కలిసేందుకు సీఎం రేవంత్ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిల్లీ వెళ్లారు. దక్షిణాది రాష్ట్రాల పై కేంద్రం వివక్ష చూపిస్తుంది. జనాభా నియంత్రణ చేస్తే బహుమతిగా నిధులు తగ్గిస్తున్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కు సాగునీరు సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లిఫ్ట్ లతో గోదావరి జలాలు తరలింపు వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు తరలింపు తో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ లక్షా 30 వేల ఎకరాల్లో సాగు నీటి ఎద్దడి లేకుండా నీటి తరలింపు సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి సీఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే



ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల స్థలాల జోలికొస్తే సహించం .. సీపీఐ (ఎం)

### ఇళ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముట్టడించిన సీపీఐ (ఎం)
### ముట్టడి ఉద్రిక్తం, తోపులాట..
### కలెక్టరేట్ లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన బాధితులు ..
### పోలీసులకు, సిపిఎం కార్యకర్తలకు వాగ్వివాదం..
### శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలి..
### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలని, మరియు 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా చౌక్ నుంచి ప్రదర్శనగా బయలుదేరిన ఇళ్లసలాల బాధితులను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. ముట్టడికి వచ్చిన సిపిఎం శ్రేణులు, ప్రజలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నుండి లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు మరియు కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇళ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల జోలికి వస్తే సహించబోమని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని ఈ కాలనీలో పేదల ఇళ్ల స్థలాల బై బ్యాక్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాలను గుంజుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఆటంకాలు కల్పించవద్దని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ అనేక దఫాలుగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే గతంలో ఖమ్మం నగరంలోని పేదలకు రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం రెవిన్యూ లో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరానికి అతి సమీపాన ఉన్న రఘునాథపాలెం మండలంలో పేదలకు కరెంటు లేకుండా నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారని వారు తెలియజేశారు. వెంటనే కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, షేక్ నాగుల్ మీరా, డివిజన్ నాయకులు షేక్ సైదులు, యర్రా రంజిత్, గుగులోత్ కుమార్, కూరపాటి శ్రీనివాస్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ ఉద్యమ కారులకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి..

### తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ ఉద్యమము..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డ్ మీద కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలైన ప్రతి ఉద్యమకరుడికి 250 చ: గ: స్థలాన్ని , 25వేల పెన్షన్ సౌకర్యం , గృహ నిర్మాణం కొరకు 10లక్షల రూపాయల నగదు లను వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసి పోస్ట్ బాక్స్ లో వెయ్యడం జరిగింది . 33జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమ కారులు అందరూ తమ తమ జిల్లాల్లో ఈ పోస్ట్ కార్డ్ ఉద్యమము ద్వారా పోస్ట్ కార్డ్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ చేస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి మానిఫెస్టో లో గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకరులకి పైన తెల్పిన హామీలను 6 గ్యారంటీల క్స్కీమ్ లో పొందుపరచడం జరిగింది . కాబట్టి ఆ హామీలను అమలు చెయ్యాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ఉద్యమము ప్రారంభం చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా "కె.వి.కృష్ణారావు , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మరియు ఉద్యమకారులు గుంతేటి వీరభద్రమ్ , పెళ్లూరి విజయ్ కుమార్ , రవిచంద్ర చౌహాన్ , షేక్ నాగుల్ మీరా , షేక్ అబ్బాస్ అలి , బురాన్ , ఆసిఫ్ , శ్రీనివాస్ నాయక్ , బాలిని భాస్కరరెడ్డి , దేవిరెడ్డి విజయ్ , భట్టు రాజేందర్ నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , రాము గౌడ్ , వల్లేపు సోమరాజు , యాకూబ్ , గాలి రాము గౌడ్ , అంకాలు , శ్రీనివాస్ విజయ్ , గద్దే వెంకట్రామయ్య , రెడ్డేబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , జయ తదితరులు పాల్గొన్నారు .

## పొదిల పార్వతి దశదిన కర్మ

### కార్యక్రమంలో పాల్గొన్న...

### తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

యాదవ సంఘం నాయకులు పొదిల చిన్న పాపారావు సతీమణి పొదిల పార్వతి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో సోమవారం జరిగిన వారి దర్శన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తోడుగా నీడగా ఇన్నాళ్లు తనతో జీవితాన్ని పంచుకొని చివరి దశలో సతీమణిని కోల్పోవడం దురదృష్టకరమని, విచారం వ్యక్తం చేశారు పాపారావును, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రస్తావించగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా కొత్త రేషన్ కార్డులు ఇండ్లు, కొత్త పింఛన్లు మంజూరు అవుతాయని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు, , చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, గోసు మధు, తోడేటి లింగ రాజు, పొదిల సతీష్, పొదిల తిరపయ్య పొదిల భూపతి, పల్లపాటి పుల్లారావు పొదిల బిక్షం పొదిల పాపారావు, మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, పొదిల రాజు, నవ్య పొదిల రాము , చిలకల లత శ్రీ, నాగరాజు మీగడ అంజయ్య , గడ్డం రామయ్య, తదితరులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో దయాకర్ రెడ్డి పర్యటన..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న ఓ జంటను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, మాచర్ల నాగరాజు, వారా నాగరాజు, మద్దినేని వారినాథ్, తోట వెంకట్, వాసు, చింతకాయల యశ్వంత్, మాచర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు.. ఏఆర్ ఏసీపీ




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగుపండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య పరిక్షల శిభిరాన్ని నిర్వహించామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వైద్య పరిక్షలు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం పన వత్తిడిలో వుండే పోలీస్ సిబ్బంది శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య

### మనవడు వేదవ్యాస్ అన్న ప్రాసన్న

### వేడుకలో పాల్గొన్న...టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

వైరా పట్టణంలో కమ్మవారి కళ్యాణ మండపంలో నిన్న జరిగినటువంటి డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య మనవడు వేదవ్యాస్ అన్న ప్రాసన్న వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఐ.పి.ఎస్. విద్యార్థుల ప్రతిభ




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మార్చి 03, అక్షరం న్యూస్.**

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు శ్రీనిత్, తరుణ్, అభిరామ్, శ్రేయాన్, మైత్ర వరుణ్ లు కటా విభాగంలో గోల్డ్, సిల్వర్ , బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వీరిని పాఠశాల చైర్మన్ మాటేటీ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని, తమ స్వీయ రక్షణ,ఆత్మ రక్షణకు తోడ్పడుతుందని అన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ మెటీరియల్ పంపిణి..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం గొల్లపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ కు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సూర్యాపేట రీజనల్ చైర్మన్ గుడి పూరి వెంకటేశ్వరరావు సహకారంతో 15 మంది పిల్లలకు టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ మెటీరియల్ ప్యాడ్స్ ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు 10/10 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు గొల్లపూడి ప్రాథమిక పాఠశాలకు గతంలో కూడ వాటర్ కోసం బోర్ ను పర్మనెంట్ ప్రాజెక్టుగా అందించామని అనేక మౌలిక సదుపాయాలు కూడా ఈ పాఠశాలకు సమకూర్చామని తెలిపారు. టెన్త్ క్లాస్ పిల్లలకు సకాలంలో పరీక్ష మెటీరియల్స్ అందించినందుకు లయన్స్ క్లబ్ వైరా వారిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు వై బుచ్చి రామారావు సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు నల్లమోతు లక్ష్మీనారాయణ హై స్కూల్ హెడ్ మాస్టర్ కె విజయబాబు ఉపాధ్యాయులు బి శైలజ వి కృష్ణారావు ఏఎం శ్రీదేవి వి సుశీల పి పద్మావతి ఎస్డి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థలో స్థలాల క్రమబద్ధీకరణకు డిస్కౌంట్ వినియోగించుకోండి

**జ్యోతి నగర్ ఎన్ టి పి స మార్చ్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారు చెల్లించాల్సిన రుసుం మొత్తంలో 25 శాతం రాయితీ కల్పిస్తూ జి ఓ ఎం ఎస్ నెం. 28 ఎం ఎ %డ%యు డి తేదీ: 20.02.2025 ద్వారా ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ,కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో స్వయంగా లేదా ఫోన్ నెం 630 2973409, 9182309215,9398130997లలో సంప్రదించాలని కోరారు.

## తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లా ను మర్యాదపూర్వకంగా కలిసిన..

## వక్ఫ్ చట్ట సవరణ బిల్ వ్యతిరేక తీర్మానం పై ప్రశంసించిన అడ్వకేట్ సాదిక్ షేక్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లా ను మర్యాదపూర్వకంగా సమ్మాన్ ఎన్జీవో (సొసైటి ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి మరియు న్యాయ్) వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్ కలిసి వక్ఫ్ చట్ట సవరణ బిల్ పై రాష్ట్ర వక్ఫ్ బోర్డు వ్యతిరేక తీర్మానాన్ని , సీఈఓ విధులను పొడిగిస్తూ వెలువడిన హై కోర్టు ఉత్తర్వుల పై హర్షం వ్యక్తం చేశారు . బిజేపీ ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్ 2024 కి వ్యతిరేకంగా తీర్మానం చేసిన భారతదేశ మొట్టమొదటి వక్ఫ్ బోర్డు గా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చరిత్ర కి ఎక్కడం ఎంతో గర్వకారణం అని సీఈఓ ఛైర్మన్ మరియు గౌరవ బోర్డు మెంబర్ లకు అడ్వకేట్ సాదిక్ షేక్ శుభాకాంక్షలు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ గా అసదుల్లా విధులను పొడిగిస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పును కూడా సాదిక్ షేక్ స్వాగతించారు . అసదుల్లాహ్ లాంటి సీనియర్ మరియు సిన్సియర్ అధికారులు వక్ఫ్ బోర్డు కి ఎంతో అవసరం అని వారి సేవలు ఎప్పుడూ ప్రశంసనీయం అని పేర్కొన్నారు . వక్ఫ్ చట్ట సవరణ బిల్ పై భవిష్యత్తు కార్యాచరణ , వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ , రెవెన్యూ అభివృద్ధి తదితర అంశాల పై సీఈఓ అసదుల్లా తో హైదారాబాద్ వక్ఫ్ బోర్డు ఆఫీస్ లో కలిసి చర్చించడం ఎంతో సంతృప్తినిచ్చిందని భవిష్యత్తు కార్యాచరణ వక్ఫ్ చట్ట సవరణ బిల్ పై చట్ట సభల్లో జరిగే తీరుని బట్టి ప్రకటిస్తాం ముఖ్యంగా సమ్మాన్ ఎన్జీవో తరఫున వక్ఫ్ చట్ట సవరణ బిల్ వల్ల కలిగే నష్టాలను, ప్రమాదాలను రాజ్యాంగ ఉల్లంఘనలను ప్రజలకు వివరిస్తూ చైతన్య కల్పిస్తున్నాం అని పేర్కొన్నారు .

## కెనాల్ కాల్వను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 03:**

పంటలకు సరిపడ నీళ్లు లేక ఎండిపోతున్నాయని మండలంలోని కంచనపల్లి, గబ్బేట,కోడూరు గ్రామస్తులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలోని బోయిన గూడెం దగ్గర 4 లైన్ కెనల్ కాలువ వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగింది. అనం తరం అయన మాట్లాడుతూరైతులు ఎవరు కూడా పంటలు ఎండి పోతాయని అధైర్య పడవద్దని ప్రతి గ్రామంలోని చెరువును నింపే విదంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి తప్పకుండా చర్యలు తీసుకుంటా రని అయన చెప్పడం జరిగింది. కెనల్ కాలువను పరిశీలించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోనే రవి,లోనే శ్రవణ్,గూడెల్లి మహేష్,వడ్లకొండ శివప్రసాద్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు

**... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**లిలిరాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**లిలిఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**లిలిరిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి**

**లిలియాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 03 అక్షరం న్యూస్**

యాసంగి పంటలో చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లి నుంచి పాల్గొన్నారు. లిరాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,లి యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు



సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, డి ఎం శ్రీకాంత్, ఎస్పీ ఎన్పీడీసీఎల్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాకు రూ 25 వేల రూపాయలు

# మద్దతు ధర నిర్ణయించాలి ..

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలి..**

**ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి ..**

**పోతినేని,తాతా మధు, భాగం డిమాండ్ ..**

**అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో**

**ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ధర్నా ..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**



ఖమ్మం:- పతనమైన ధర తో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని, ఆహార పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి, మిర్చి క్వింటా కు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి అని, ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా బొంతు రాంబాబు, కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు, శాసన మండలి సభ్యులు తాతా మధు మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు తెలంగాణ రాష్ట్రం లో అగ్రస్థానంలో ఉండటం తోపాటు నాణ్యమైన మిర్చి దిగుబడులు సాధించిన రైతులు మార్కెట్లో ధరలు లేక పోవడం తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. ఖమ్మం మిర్చి మార్కెట్ సమీప జిల్లాలో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణం లో మిర్చి పంట సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. మిర్చి పంట ను ఆహార పంటల జాబితాలో చేర్చి మిర్చి క్వింటా కు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫేడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులు అధిక సంఖ్యలో కౌలు రైతులు ఉన్నారు అని పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో ఇప్పటికే నాలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని, రైతుల ఆత్మహత్యలు నివారణ చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. మిర్చి ఎగుమతులు ద్వారా ఇప్పటి వరకు విదేశీ మారక ద్రవ్యం పొందిన కేంద్ర ప్రభుత్వం కష్టం లో ఉన్న మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, పురుగుమందులు పై 18 శాతం , ఎరువులు పై 5 శాతం జిఎస్టి వసూలు చేస్తున్న ప్రభుత్వాలు రైతులు సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు, ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు, రైతులు సమస్యలు పరిష్కారం కోసం రైతులు ఉద్యమం రాజకీయాలకు అతీతంగా ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, బాణోతు చంద్రావతి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, తాతా భాస్కరరావు, చింతనిప్పు చలపతిరావు, వాసిరెడ్డి ప్రసాద్ ఎస్ కె మీరా,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డపాటి రమేష్, ఆఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు వివిధ రైతు సంఘాల నాయకులు అడపా రామకోటయ్య,లాకవత్ గిరిబాబు, పగడాల నాగరాజు, చుంచు విజయ్,బొమ్మర రాంమూర్తి, పాసంగుల చంద్రరావు, మిడికంటి వెంకటరెడ్డి, భాగం ప్రసాద్,శీలం సత్యనారాయణ రెడ్డి,తాళ్ళపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ, గోడవర్తి నాగేశ్వరరావు, బిక్కసాని గంగాధర్, సుదర్శన్ రెడ్డి , వత్సవాయి జానకి రాములు, తుళ్ళూరు రమేష్, ఉపేందర్, బిగి రమేష్, ముత్యాల సత్యనారాయణ, దేరగుల బ్రహ్మం, పాశం అప్పారావు, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు,గుండా సత్యనారాయణ రెడ్డి, సకినాల శ్రీనివాసరావు, ఉపేందర్ , రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే విజయ రమణ రావు.**



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), మార్చి 3, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ముగ్గు పోసి, ఎమ్మెల్యే విజయ రమణ రావు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగు తుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అన్ని హంగులను సిద్ధం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. జాప్యం లేకుండా ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్టు ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల ను నెర వేరుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని, ఇవ్వకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దానాయక్ దామోదర్ రావు,దుగ్యాల సంతోష్ రావు,ఆనంద రావు, సతీష్ రావు,కాల్వల శ్రీనివాస్,బిరుదు కృష్ణ, అబ్బయ్య గౌడ్, శేఖర్, మాతంగి లచ్చయ్య,సుల్తానాబాద్ మండలం యూత్ అధ్యక్షులు అజయ్, దాసరి రాజమల్లు, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి,మల్లయ్య, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# హత్య కేసును మిస్టరిని చేదించిన మణుగూరు పోలీసులు

**నిందితుడు వినోద్ సింగ్ అరెస్ట్-వివరాలు వెల్లడించిన డీఎస్పీరవీందర్ రెడ్డి**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

మణుగూరు, : దుర్గా ఇన్ఫ్రా కంపెనీ కార్మికుడు ముని ప్రసాద్ విశ్వకర్మ (32 ) హత్య కేసు మిస్టరీ ని పోలీసులు ఛేదించారు. దుర్గా ఓసి కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్న ముని ప్రసాద్ విశ్వకర్మ ఫిబ్రవరి 27 రాత్రి కంపెనీ క్యాంపు సమీపంలో హత్యకు గురయ్యారు. కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణుగూరు ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా డీఎస్పీ రవీందర్ కు రెడ్డి ఆధ్వర్యంలో సతీష్ కుమార్ తన బృందాలతో దర్యాప్తును ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో శరవేగంగా అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజి త్, ట్రైన్ ఎస్సైమనిషాలతో కలిసి మూడు బృందాలుగా ఏర్పడిన పోలీస్ లుఅనుమానిత ప్రదేశాలను పరిశీలించి,నిందితుని గుర్తించి అరెస్ట్ చేశారు. సోమవారం మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మధ్య మత్తులో ఇద్దరు మిత్రుల మధ్య జరిగిన ఘర్షణ హత్యకు దారితీసిందని డి.ఎస్.పి తెలిపారు. హంతకుడు గుజరాత్ కు చెందిన వినోద్ సింగ్ గా గుర్తించామని డి.ఎస్.పి చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఆయన పేర్కొన్నారు. హత్య కేసిన త్వరితగతిన చేధించిన మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తో పాటు ఆయనకు సహకరించిన ఎస్ఐ లుప్రసాద్, రంజిత్, ట్రైన్ ఎస్సై మనిషా, మరియు సిబ్బంది వీర, షమీ, రామారావు లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డును అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ సతీష్ కుమార్, ఎస్సైలు, మెడ ప్రసాద్, రంజిత్ , పాల్గొన్నారు.

**అఖిలపక్ష రైతు సంఘాలు ఆధ్వర్యంలో**

# ఏర్పాటు చేసిన రైతులు ధర్నా

**కార్యక్రమంలో పాల్గొన్న లకావత్ గిరిబాబు..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**



రైతులు పండించిన మిర్చి పంటకి గిట్టుబాటు ధర లేక అపసోపాలు పడుతున్న రైతన్నకి మేమున్నామంటూ ధైర్యాన్ని ఇవ్వడానికి ఖమ్మం జిల్లాలో అఖిలపక్ష రైతు సంఘాలు ఏర్పాటు చేసిన రైతులు ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధు , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండబాల కోటేశ్వరరావు , రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు ధర్నాలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. పాల్గొన్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు వట్లాడుతూ..రైతు ధర్నా అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మిర్చి రైతులను ఆదుకోవాలని గతంలో క్వింటాలుకు 25 వేల నుంచి వెళ్లి 30000 పలికిన ధర నేడు పదివేలకు పడిపోవడం వల్ల మిర్చి రైతులు అన్నమో రామచంద్రా అంటూ ఆవేదన చెందుతున్నారు. రైతులు పండించిన పంటకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ 25వేల రూపాయలు చెల్లించే విధంగా బాధ్యత చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజి నెంబర్ 9 లోని నాడు మిర్చి రైతులకు రూ. 15000 తగ్గకుండా పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించడం, రైతులను నట్టేట ముంచడమే. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి మిర్చి రైతుల గిట్టుబాటు లేకపోవడం పై రివ్యూ నిర్వహిస్తుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రం పాలనపై సోయిలేఖ తన రాజకీయాల కోసం ఎన్నికల్లో ప్రచారాలు చేస్తూ కాలం గడుపుతున్నా డు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ రైతులకు మద్దతు ధర ఇచ్చే విధంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి తెలంగాణ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.



# ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

**... విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ**

**భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు**

**మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి**

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -03 అక్షరం న్యూస్**

ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లిసమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లివిద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూలి, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు . పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





# అట్టహాసంగా గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం

**పెద్దపల్లి టౌన్ మార్చి 03 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం ఆనందోత్సవ్ – ఎ ఫెస్టివల్ ఆఫ్ జాయ్ ను ఆర్య వైశ్య భవన్ లో ఉత్సాహంగా అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ అక్షర గణిత అష్టావధాని పుల్లూరి ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలు పాఠశాల లక్ష్యాలు పోషకుల ప్రోత్సాహం తదితర అంశాలను పాఠశాల వార్షిక నివేదిక రూపంలో చదివి వినిపించారు అనంతరం ముఖ్య అతిథి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ జీవితంలో గణితం అనేది చాలా ముఖ్యమైన భాగమని అది మన జీవితంతో అనుసంధానించబడి ఉందని అన్నారు విద్యార్థి జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు అనంతరం పిల్లలు ఏదైనా పదం లేదా వాక్యం చెప్పగానే అందులోని అక్షరాల సంఖ్యని టకీమని చెప్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా గత 18 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తూ ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది వారికి ఉజ్వల భవిష్యత్ ని అందించడంలో మాకు సహాయ సహకారాలు అందిస్తున్న పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు నాటకం ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి విద్యార్థులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు వీరి సృజనాత్మకతకు అద్దం పట్టాయి ప్రతి నృత్యం ఉత్సాహాన్ని నింపింది ప్రతి పాట హృదయాలను హత్తుకుంది నాటిక ద్వారా సామాజిక సందేశాన్ని అందించారు క్లాసికల్ ఫోక్ వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు మంత్రముగ్ధమైన వాతావరణాన్ని సృష్టించాయి విద్యార్థుల ప్రతి అడుగులోనూ అద్భుతమైన శ్రమ నైపుణ్యం కనిపించాయి కార్యక్రమం చివర్లో ప్రిన్సిపాల్ విజయ్ విద్యార్థినీ విద్యార్థులు టీచర్లు తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థుల కృషిని అభినందించారు ఈ వేడుక విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది ఈ కార్యక్రమంలో రజియుద్దీన్ లింగేశ్వర్ సృజన స్రవంతి రాజు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదు

**-మంత్రి పొన్నంప్రభాకర్..**



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 03(అక్షరం న్యూస్ )**

కేంద్రం హామీలు ఇచ్చినా, నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే అభివృద్ధి నిధులు రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. సోమవారం హుస్నాబాద్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రం హామీలు ఇచ్చినా, నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే అభివృద్ధి నిధులు రావడం లేదనిఅన్నారు .రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి రావాల్సిన అంశాలపై కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు తన వల్లే వచ్చింది అని పక్క రాష్ట్ర కేంద్ర మంత్రి తో చెప్పించుకున్న ఘనత కిషన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టల్ కు ఏనాడైనా కిషన్ రెడ్డి ప్రయత్నించారా ? అని ప్రశ్నించాడు. బండి సంజయ్ ను తొలగించి కేసీఆర్ బినామిగా అధ్యక్షుడు అయ్యాడు. ఇప్పుడు కూడా బిఅర్ఎస్ కు బినామీ గా ఉన్నాడు. మీరు అడ్డుకొనట్లయితే తెలంగాణకు అభివృద్ధి ప్రాజెక్టులు ఎందుకు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డి కి ఇష్టం లేదు. మేమేమీ కిషన్ రెడ్డి నీ బిచ్చం వేయమని అడగడం లేదు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడుగుతున్నాం. తమిళ నాడు వంటి రాష్ట్రాలు అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేస్తాయి. కేంద్రం నుంచి నిధులు తేవడం లో కిషన్ రెడ్డి కి ప్రణాళిక లేదు. ఈ రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి నువ్వు చేస్తే చెప్పాలి. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు చేస్తే సహించం. కుల గణన పై నేను స్వయంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు లకు ఫారాలు పంపాను. అయినా వారు వివరాలు ఇవ్వలేదు. కుల గణన పై బిఅర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు ఇక లేదు. కులఘనన ను కేంద్రంలో ఆమోదింప చేసే బాధ్యత రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులదే. గుజరాత్ సిఎం గా ఉన్నప్పుడు 70 కులాల్ని ఓబీసీ లుగా గుర్తించినట్లు చెప్పారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా ఇక్కడి కేంద్ర మంత్రులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో చెప్పాలని అన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 02(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అదేవిధంగా నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్**



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), మార్చి 3, అక్షరం న్యూస్.**

మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ కోరారు. సోమవారం మున్సిపల్ పరిధిలో కార్యాలయ సిబ్బందితో కలిసి స్వయంగా ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల తోపాటు ఇతర పన్నులు చెల్లించాలని,పట్టణ ప్రజలను కోరారు. పన్నుల చెల్లింపు ద్వారా మున్సిపల్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని, నిర్లక్ష్యం వహించ కుండా 100% పన్నులు వసూలు చేయాలని సిబ్బందికు ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నుల బకాయిలు పేరుకు పోయాయని తద్వారా మౌలిక వసతుల కల్పనలు అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని ప్రజలు సహకరించి పన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రజలందరూ పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. కమిషనర్ తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిండిప్రోలు గ్రామంలో పురాతన ఆలయాల ఆనవాళ్లు..

## శ్రీరాముని పాదాలుగా చెబుతున్న గ్రామస్తులు..వందల సంవత్సరాల చరిత్ర గలిగిన శ్రీరాముని పాదాలు.. నాకు గుడి కట్టించమని భక్తున్ని కలలో కోరుతున్న శ్రీరాముడు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం శివారు ప్రాంతం వీర కాశీపట్నం ప్రాంతంలో మరో పురాతన ఆలయ ఆనమాలు తెలుగులోకి వచ్చినాయి వందల ఏళ్ల చరిత్ర కలిగినటువంటి శ్రీరాముని పాదాలుగా గ్రామస్తులు చెప్పుకుంటున్నారు ఇదే ప్రాంతానికి సంబంధించిన దేవుని గుట్ట పైన కూడా ఇలాంటి శ్రీరాముని పాదాలు ఆనమాలు ఉన్నట్టుగా గ్రామస్తులు చెప్తున్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన త్రేతా యుగం నాటి శ్రీరాముని పాదాలు మన తిరుమలాయపాలెం మండలంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని చెప్తున్నారు ఈ పాదాలను ఆధారం చేసుకొని చూస్తే త్రేతాయుగం నాటి శ్రీరాముని పాదాలుగా చెప్తున్నాయి పిండిప్రోలు శివారు ప్రాంతంలోనే మూడు ప్రాంతాలలో ఇలాంటి పాదాల ఉండటం ఒక వింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఒకటి పిండిప్రోలు పుట్టపైన రెండవది వీర కాశీపట్నం ప్రాంతం మూడవది తెట్టెల పాడు ప్రాంతం లో నరసింహ స్వామి దేవాలయం లో కనిపించడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి గత చరిత్రను పురావస్తు శాఖ వారు పరిశీలిస్తే వీటి పూర్తి ఆధారాలు లభిస్తాయని ఇక్కడ ప్రజలు చెప్తున్నారు ఇక్కడ ఉన్న ఆధారాలను పాదాలను చూసి ఇక్కడ ప్రజలు రకరకాల కథలు చెప్పుకుంటున్నారు మేము ఇక్కడ చిన్నప్పుడు పెద్ద బండ ఉండేదని ఈ బండపై మేము పశువుల కాయడానికి వచ్చినప్పుడు ఈ పాదాలు ఉండేవని మేము ఏ తినుబండరాలు తెచ్చుకున్నా గాని రాముని పాదాలకు సమర్పించిన తర్వాతనే మేము తినేవారిమని ఇక్కడి గ్రామస్తులు తెలియపరుస్తున్నారు. ఇక్కడ నుండి కూతవేటు దూరంలో ఉన్నటువంటి జల్లేపల్లి గుట్టలు మనకు చారిత్రక కట్టడాలను చూస్తూనే ఉన్నాయని వాటిని ఆధారం చేసుకొని ఇక్కడ శ్వేతాయుగం నాటి శ్రీరాముడి నడియాడిన ప్రాంతంగా చెప్పుకోవచ్చు ఇక్కడ గ్రామస్తులు అంటున్నారు ఖమ్మం జిల్లా చరిత్ర పుటలలో శ్రీరాముడు నడియాడిన ప్రాంతాలుగా ఉన్నాయని చెప్పకనే చెప్పవచ్చును ఆ కోపకు చెందినవే ఈ పాదాలుగా ఇక్కడి గ్రామ ప్రజలు చెప్తున్నారు మరోవైపు కాకతీయుల కాలం నాటి ఆలయాలు మన ఖమ్మం జిల్లాలో ఇప్పటికి చాలా ఉన్నాయి కొన్ని కనుమరుగై నాయి మరలా ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి మొన్నటికి మొన్న కొక్కిరేణి ఊర్లో పుట్టపై ఉన్నటువంటి పురాతన ఆలయం ఒకటి వెలుగులోకి రానే వచ్చింది అక్కడ కూడా ఇలాంటి ఆడవాళ్లు కళ్ళకు స్పష్టంగా కనిపిస్తున్నాయి వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఇలాంటి చారిత్రక కట్టడా లు మన తిరుమలాయపాలెం మండలంలో







ఉండటం తిరుమల పాలెం యొక్క అదృష్టంగానే భావించవచ్చు ఇప్పటికైనా పురావస్తు శాఖ వారు వీటిపై దృష్టి సారించి వెలుగులోకి తీసుకొచ్చి పునర్నిమిస్తే చరిత్రలో సజీవంగా నిలిచిపోతాయని చెప్పగానే చెప్పవచ్చు ఏదేమైనా శ్రీరాముని పాదాల ను పాదాల వద్ద మేము గుడి నిర్మించి తీరుతామని పెండిప్రోలు గ్రామానికి సంబంధించిన ఒక రైతు మడి కంటే భూషయ్య అనే రైతు ముందు పడి ఈరోజు ఈ ప్రాంతాన్ని అంతా శుభ్రపరచడం జరిగింది. త్వరలో ఇక్కడ గ్రామ పెద్దల సహాయాలతో గుడి నిర్మించి తీరుతామని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముని గుడి నిర్మాణ వ్యవస్థాపకులు మడి కంటి భూషయ్య యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు దొడ్డ గురవయ్య బండి వీరయ్య రామన బోయిన రవి చామకూరి సత్యం మీగడ సురేష్ పూజల సహదేవ చామకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.22 కోట్ల వ్యయంతో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు..

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి తో జీవో ఆర్ టీ నెం. 65 విడుదల చేసిన ప్రభుత్వం..

హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. మధిర నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి తో తాజాగా ముదిగొండ కేంద్రంగా 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే హామీని నెరవేర్చారు. అందులో భాగంగానేడు రూ.22 కోట్ల వ్యయంతో 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెం.65 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ముదిగొండ మండల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఆసుపత్రిని మంజూరు చేయించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు...

## మహాత్మా మన్నించు.. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్‌కు.. గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుంది




**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా, తుడిచేస్తా అనే కురచ బుద్ధితో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి జాతిపిత గాంధీజీ కూడా టార్గెట్ అయినట్టున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. గాంధీ పేరు చెప్పి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్ప, ఆయన పట్ట, ఆయన సిద్ధాంతాల పట్ల కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని మండిపడ్డారు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనేది గాంధీ గారి సిద్ధాంతం అయితే, రేవంత్ రెడ్డిది చెడు విను, చెడు చూడు, చెడు మాట్లాడు అనే సిద్ధామని ధ్వజమెత్తారు. అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేయడానికి ఆయన అనుసరిస్తున్న మూల సూత్రం ఇదేనని విమర్శించారు.

సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ముందు ఉన్న విగ్రహాన్ని చూసుకోవడం చేదకానీ బాపు ఘాట్ పునరుద్ధరిస్తామని బడాయి కొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్ పార్టీకి, గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుందన్నారు. నాడు ఎంతో ఆడంబరంగా ఆవిష్కరించుకున్న గాంధీ విగ్రహం.. నేడు నిర్వహణ లేక ఈ స్థితిలో ఉండటం బాధకరమని చెప్పారు. ఓ మహాత్మా మన్నించు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'అక్టోబర్ 2, 2022 గాంధీ జయంతిని పురస్కరించుకొని నాడు సీఎంగా ఉన్న కేసీఆర్ గారు గాంధీ ఆసుపత్రి ముందు ఆవిష్కరించిన గాంధీ గారి కాంస్య విగ్రహం ఇది. కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా, తుడిచేస్తా అనే కురచ బుద్ధితో ఉన్న సిఎం రేవంత్ రెడ్డికి జాతిపిత గాంధీజీ కూడా టార్గెట్ అయినట్టున్నారు. గాంధీ పేరు చెప్పి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్ప, ఆయన పట్ల, ఆయన సిద్ధాంతాల పట్ల కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనేది గాంధీ గారి సిద్ధాంతం అయితే, రేవంత్ రెడ్డి ది చెడు విను, చెడు చూడు, చెడు మాట్లాడు అనే సిద్ధాంతం. అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేయడానికి ఆయన అనుసరిస్తున్న మూల సూత్రం ఇదే.గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్ పార్టీకి, గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుంది. ఉన్న గాంధీ విగ్రహాన్ని చూసుకోవడం చేత కాదు, కానీ బాపు ఘాట్ పునరుద్ధరిస్తమని బడాయి కొడుతున్నడు. ఆనాడు ఎంతో ఆడంబరంగా ఆవిష్కరించుకున్న గాంధీ విగ్రహం, నేడు నిర్వహణ లేక ఈ స్థితిలో ఉండటం బాధాకరం. ఓ మహాత్మా మన్నించు!' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవు: కేటీఆర్

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రమాదానికి కారణం కేసీఆర్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు.మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్లు ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.



## కెమెరా చేతపట్టి లయన్ సఫారీకి వెళ్లిన ప్రధాని మోదీ.. ఫొటోలు వైరల్

నేడు ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లయన్ సఫారీకి వెళ్లారు. నిత్యం అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉండే ప్రధాని.. తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యానికి వెళ్లారు. కెమెరా చేతపట్టి సింహాలను ఫొటోలు తీశారు.పధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం తన సొంత రాష్టం గుజరాత్ కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆదివారం సాయంత్రం అక్కడ సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి సాసన్‌లోని రాష్ట్ర అటవీ శాఖ నిర్వహించే అటవీ అతిథి గృహం సిన్హ్ సదన్‌లో రాత్రి బస చేశారు. సోమవారం ఉదయం స్థానిక మంత్రులు, అటవీ శాఖ సీనియర్ అధికారులతో కలిసి సిన్హ్ సదన్ నుంచి సఫారీకి బయల్దేరారు. జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో సింహ సఫారీకి వెళ్లారు.

# ఆలస్యం చేయకండి.. అత్యవసరంగా పిల్లల్ని కనండి

## తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ కీలక విజ్ఞప్తి

తమిళనాడు: తమిళనాడు ప్రజలకు సీఎం ఎంకే స్టాలిన్ (%వీఖ క్ష్ఖుశ్రీఱఅ%) కీలక విజ్ఞప్తి చేశారు. తమిళనాడు ప్రజలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్న కుటుంబ నియంత్రణ చర్యలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉంచాయని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తమిళనాడు రాష్ట్రం 8 ఎంపీ స్థానాలను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఆలస్యం చేయకుండా తన విజ్ఞప్తి మేరకు వెంటనే పిల్లల్నికనాలని పిలుపునిచ్చారు.కాగా, గతంలోనూ స్టాలిన్ ఇలాంటి విజ్ఞప్తే చేశారు. రాష్ట్ర ప్రజలు ఎక్కువ మంది పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 16 రకాల సంపదలకు బదులుగా 16 మంది పిల్లలను కనాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టామన్నారు. దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు.

దక్షిణాది రాష్ట్రాల్లో డీలిమిటేషన్ ? సెగ రాజుకుంటున్నది. వచ్చే పార్లమెంట్?ఎన్నికల నాటికి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్రం భావిస్తోంది. కేంద్రం అనుసరించబోతున్న ఈ విధానంపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం భారీగా లాభపడతాయని ఐదు రాష్ట్రాల సీఎంలు, రాజకీయ పార్టీల నేతలు మండిపడుతున్నారు.

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వద్దు..కేవలం జనాభా ఆధారంగా దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ సీట్లను నిర్ణయించరాదు అని కేంద్రాన్ని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ఇటీవలే కోరారు. ఒకవేళ అలాంటి ప్రయత్నం ఏదైనా జరిగితే, దాన్ని ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా తమ రాష్ట్రానికి ఎటువంటి అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. మా డిమాండ్ చాలా స్పష్టంగా ఉందని, కేవలం జనాభా ఆధారంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరగవద్దు అని, జనాభా నియంత్రణకు దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర చర్యలు తీసుకున్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు డీలిమిటేషన్ ద్వారా ఆ రాష్ట్రాలను శిక్షించవద్దు అని కేంద్రానికి స్టాలిన్ విజ్ఞప్తి చేశారు.



ఎక్కువమంది పిల్లల్ని కనండి..

ఏపీ సీఎం ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఇటీవలే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. జనాభా సమతుల్యతపై వృద్ధాప్య జనాభా ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కుటుంబాలు ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండాలని చంద్రబాబు కోరారు. ఇద్దరు లేదా అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వ్యక్తులు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అనుమతించే చట్టాన్ని తెచ్చేందుకు తమ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నదని వెల్లడించారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా యువ న్యాయవాది యాస యుగంధర్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 3 / అక్షరం లీగల్ న్యూస్ –

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ పీ సీ సీ ) రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా యువ న్యాయవాది యాస యుగంధర్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. యుగంధర్ నియామకంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లీగల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు మరియు న్యాయవాదులు మహమ్మద్ సాధిక్ పాషా, తోట మల్లేశ్వరరావు, ఎర్రపాటి కృష్ణ, గడిపల్లి మహేష్, వేల్పుల సుధాకర్, మారపాక రమేష్, లక్కినేని సత్యనారాయణ, పిట్టల రామారావు, మేకల దేవేంద్ర, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, డి.సమంత్, ఎస్.కె. అంకుష్ పాష, వడ్లకొండ హరి ప్రసాద్, మెండు రాజమల్లు తదితరులు అభినందనలు తెలిపారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ డైరీ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా..



వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / మార్చ్ 3 / అక్షరం న్యూస్ –

ప్రతి పౌరులు సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా కమిషనర్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో సొసైటీ డైరీ వరంగల్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ఝా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ:ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సహా చట్టం ప్రభుత్వ పనితీరులో పారదర్శకతనూ, జవాబుదారీతనాన్నీ ప్రోత్సహించి అవినీతి రహిత సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సహ చట్టాలను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో వారికి కావాల్సిన సమాచారాన్ని నేరుగా దరఖాస్తుదారులే పొందవచ్చుని, సమాచారం పొందడం రాజ్యాంగపరమైన హక్కు అని అన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు, మరియు సామాన్య ప్రజలకు సహ చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో వారికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో ముఖ్య పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో అవినీతి నిర్మూలనలో భాగస్వాములై నిరంతరం కృషి చేస్తున్న సహ చట్టం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్, హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యహి యా జాబురి, హనుమకొండ జిల్లా మీడియా కన్వీనర్ హలీం షరీఫ్, వరంగల్ జిల్లా లీగల్ అడ్వైజర్ షేక్ కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి ..

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 3 / అక్షరం న్యూస్ – : కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆధారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల, వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా కోలి చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సిఏం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ.5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు. సమావేశంలో టైలర్లు ఎన్ నాగేశ్వరరావు, రమేషు, కొండ శ్రీనివాసు, సురేష్, సాయి, స్నేహ, రమా, సోనీ, కావ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యాలయాలకు అనువైన ప్రదేశం ఫంక్షనల్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 03(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోనీ పొత్కపల్లి గ్రామంలో ప్రసన్న ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శు భ కార్యాలయాలకు అనువైన ప్రదేశం ఫంక్షన్ హాల్లే నాని అన్నారు ఓదెల గ్రామానికి చెందిన అల్లం రమేష్ సంబంధించిన ఫంక్షన్ హాల్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బోడ కుంటి చిన్నస్వామి బోడకుంటి శంకర్ రెడ్డి రజనీకాంత్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబాల కొమురయ్య పడాల రాజు గుండేటి ఐలయ్య యాదవ్ అంకం రమేష్ కట్కూరు సమ్మిరెడ్డి డాక్టర్ రాజన్న తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో సబర్డినేట్ గా విద్యార్థులకు ఎన్నో సేవలు చేశారు- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ : జడ్పిహెచ్ఎస్ లో ఆఫీస్ సబర్డినేట్ గా 25 సంవత్సరాలు విద్యార్థులకు ఎన్నో సేవలు చేశారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లిలోని జడ్పీహెచ్ఎస్ లో ఆఫీస్ సబార్డినేట్ ఇంకా పనిచేస్తున్న జయమ్మ సోమవారం పదవీ వివరణ పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పాఠశాలకు విద్యార్థులకు ఎంతో సేవ చేశారని కొని ఆడారు. నిరంతరం విద్యార్థుల చదువు కొరకు కృషి చేశారని అన్నారు. జయం వాచ్ చేసిన సేవలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా మారి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, ఎం. ప్రభాకర్, ఉపాధ్యాయులు సుదర్శన్, సరళమ్మ, రమాదేవి, రాజమహేందర్ రెడ్డి, జంగయ్య, కరుణాకర్, సురేష్, నరసింహ చారి, శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, కృష్ణ రాజిల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అందులో భాగంగా నార్సింగి రోడ్డులో గల స్కైలా అపార్ట్మెంట్ పక్క వీధి కూలీ కుతుబ్షాహీ నగర్ కాలనీలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. స్థానికంగా మంచినీటి సరఫరా సరిగా లేదని, కేవలం రెండు రోజులకు ఒకసారి అరగంట మాత్రమే వస్తుందన్నారు. దీంతో ట్యాంకర్లపై ఆధారపడితే ట్యాంకర్ల ధరలు విపరీతంగా పెంచేశారన్నారు. అంతేకాకుండా స్థానికంగా ముష్కం చెరువుతో నిండిపోయి తీవ్ర దుర్గంధం, దోమల బెడద పెరిగిపోయిందన్నారు. త్వరలోనే చెరువు అన్యాక్రాంతం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వీధి దీపాలు లేక స్థానికంగా దోమలు పెరిగిపోయాయని అన్నారు. సీసీ కెమెరాలు సైతం పనిచేయడం లేదని, దీంతో దిక్కు తోచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీకాంత్, జీ విటల్, మల్యాద్రి నాయుడు, ఉపేంద్ర నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, కందాట ప్రవీణ్, సుమ నలిని, బొడ్డు శ్రీధర్, రమణమూర్తి, భాస్కర్ గౌడ్, రేఖ, రామాంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు తోకల శ్రీనివాస్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ : గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ గౌలిదొడ్డి వీర శివ లింగాయత్ గౌలి శివుని దేవాలయ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. స్థానికంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయ భూములు రెండు ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని నిర్మాణాల సైతం నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమిని తిరిగి దేవాలయానికి కేటాయించాలని లేనియెడల ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు. అవసరమైతే చుట్టుపక్కల పట్టాదారులతో చర్చిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ ముఖ్య నాయకులు బిక్షపతి యాదవ్, రాజేష్, శివ రాజు, జైదీప్, ఆదిత్య, బల్వంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, తలారి చిన్న, శంకర్ రెడ్డి, శివ లింగాయత్, దేవాలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు మహాగౌలి రామోజీ, ఉపాధ్యక్షులు సింధు కందకర్, జనరల్ సెక్రటరీ బాజీరావు, చంద్రకాంత్, సుభాష్ రాను, మంగప్ప, స్థానిక యువకులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాల**




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అగ్నిమాపక కేంద్రం లేని కారణంగా అగ్ని ప్రమాదాలను నివారించడంలో వైఫల్యం చెందాల్సి వస్తుందని మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల అన్నారు. ఈ మేరకు అన్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాల మాట్లాడుతూ.. స్థానికంగా ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలు లేకపోయేసరికి అగ్ని ప్రమాదాలు తీవ్రంగా ప్రభావాన్ని చెబుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానికంగా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు రెండు లక్షల పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీద నరేందర్, సీనియర్ నాయకులు అందే లక్ష్మణరావు, గోరుకంటి విటల్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్, కందాడ ప్రవీణ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మహమ్మద్, సుమన్, యాలాల బెన్నీ, అశ్వక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ క్షేత్రస్థాయి లో పరిశీలన




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ : ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లో కోసం ఏర్పాటుచేసిన జీవో 28 ని పక్కాగా అమలు చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ల క్షేత్రస్థాయి పరిశీలన కోసం జీవో 28 ప్రకారం పలు నియమ నిబంధనలను విదించిందని అన్నారు. అందులో ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై 25% రాయితీ కల్పించిందన్నారు. ఇదివరకే ఫీ ఇంటిమేషన్ లెటర్ వచ్చిన వారికి కూడా 25% రాయితీ ఇచ్చి మళ్లీ ఫీ ఇంటిమేషన్ లెటర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్పొరేషన్ పరిధిలో విస్తృతస్థాయిలో ప్రచారం, కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రోహిబిషన్ అండ్ ల్యాండ్స్ వాటర్ బాడీ స్కూల్ 200 మీటర్లకు బయట ఉన్న వాటిని తక్షణమే గుర్తించి ఈనెల 31 వరకు క్షేత్ర పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అధికారులు సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, ఆపరేటర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, రిసోర్స్ పర్సన్లు, డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ :

రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట మండలం నార్సింగికి చెందిన శ్రీనివాస్ మణికొండలోని ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నాడు. ఈ నెల 2 వ తేదీన విధులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతుండగా ఓ కారు ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలకు గురైన శ్రీనివాస్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థానానికి చేరుకున్న పోలీసులు శ్రీనివాస్ మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు !




మార్చి 03 / అక్షరం న్యూస్

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారుంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల పక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయట్పడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నకుంటారు.

# కార్పోరేట్లకు ఊడిగం మానాలి

- **వ్యవసాయరంగం బలోపేతం ముఖ్యం**
- **ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి**

న్యూఢిల్లీ,మార్చి3 అక్షరం న్యూస్

ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్‌ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. వ్యవసాయరంగంలో మనం ముందున్నాం. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి మనది. అది మరచి విదేశీ పెట్టుబడుల కోసం దేబురించడం సరికాదు. కార్పోరేట్లకు చేసే మేలు వల్ల సామాజిక బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ

మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పు కోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల మీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడింది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచు తోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తు లో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్‌మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.

# రాజధానిపై ఇక వడివడిగా అడుగులు

**అమరావతిపై తాత్సారంతో విపరీతంగా నష్టం**

**జగన్ తీరుతో 30 ఏళ్లు వెనక్కి పోయిన ఎపి**

అమరావతి,మార్చి3అక్షరం న్యూస్

రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈ క్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్లకంప చెట్లను ఇటీవలే తొలగిచారు. టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. హైదరాబాద్, ముంబై నగరాల సరసన ఉండేలా చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా ఐదేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం

ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతో అభివృద్ధికి అవకాశం ఉన్నా.. సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకోలేదు. రాజధాని అంటే ఏ రాష్ట్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్‌కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అపప్రథను మూటగ్టటుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్ధిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. గత ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి రాజధానిని లేకండా చేయడమేనని వేరుగా చెప్పనక్కరల్లేదు. విశాఖకు రాజధానిని తరలించాలన్న ఆత్రుతతో విలాసవంతమైన భవంతులను నిర్మించుకున్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలోఎవరు ఉన్నా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎపి కూడా 6వేల కోటలను కేటయింది. ఇక టెండర్లను ఫైనల్ చేయనుంది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి కాలనీవాసులు తలారి చంద్రశేఖర్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ / మార్చి 03 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివ సాయి నగర్ పరిసర కాలనీలలో మంచినీటి సమస్యలు పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె అశోక్ రెడ్డిని మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ తో కలిసి కాలనీవాసులు కలిశారు. ఈ మేరకు సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో స్పందించిన ఎండి జీఎం మహేందర్ నాయక్ ఫోన్ ద్వారా సమాచారాన్ని తెలియజేసి మంచినీటిని అందించాలని ఆదేశించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఆయన నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. స్థానికంగా వేసేవి కాలం నేపథ్యంలో మంచినీటి సమస్య తీవ్రమైందని అన్నారు. సాధ్యమైనంత త్వరగా నీటి సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రంగస్వామి, రమణారెడ్డి, రామారావు, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బిజెపి నాయకత్వానికి మొగ్గు చూపుతున్నారు తోకల శ్రీనివాస్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 03 / అక్షరం న్యూస్ : ప్రజలు బిజెపి పాలనను కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులు, మహిళ నాయకురాలు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురికి తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన దేశ ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా మోడీ పని చేస్తున్నారని అన్నారు. స్వదేశంలోనూ విదేశంలోనూ భారతఖ్యాతిని పెంచేందుకు అన్ని విధాల మోడీ శ్రమిస్తున్నారని వివరించారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్య నాయకులు అనురాధ, స్వప్న యాదవ్, గౌరి, విజయ,శిరీష, జ్యోతి,ఆర్ సుజాత, లావణ్య, పుష్పలత, అశ్విని, సుధా, హిమబిందు, టి అమరేందర్ రెడ్డి, టి రవి, డి వాసు, డి రాజు, ఎం గోపి, దీపక్ కుమార్, రుషి,ఏ సుబ్బారావు, ఆంజనేయులు, ప్రకాష్, అరుణ్ కుమార్ లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీ లీల, మల్లారెడ్డి, శేఖర్, నరేష్ యాదవ్, భీమార్జున్ రెడ్డి, పవన్ లంక సాయి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికథల సృష్టికర్త

**సత్యం శంకరమంచి జయంతి**

గుంటూరు,మార్చి3అక్షరం న్యూస్ :

అమరావతి కథల సృష్టికర్త ఆయిన సత్యం శంకరమంచి జయంతి మార్చి 3న జరుపుకుంటున్నాం. సత్యం శంకరమంచి పుట్టి ఇప్పటికి 88ఏళ్ళు పూర్తయ్యాయి. కానీ, 50ఏళ్లకే ఆయనకు నూరేళ్లు నిండాయి. నూరేళ్లే కాదు,ఎన్నేళ్ళైనా నిండుగా నిలిచివుండే అజరామరమైన అమరావతి కథలు అపురూప శిల్పాలు అని ఎందరెందరో మహామహులు పొగడ్తల పొన్నచెట్లు నాటారు. ఈ కథా సంపుటిని 1979లో రాష్ట్ర సాహిత్య అకాడెమి పురస్కారం వరించింది. శ్యామ్ బెనెగల్ వంటి దిగ్ దర్శకుడు ఈ కథలను దృశ్యమానం చేశారు. దానితో, తర్వాత తరాలకు ఈ సంపద చేరింది. అల్పాక్షరాల అనల్పార్థ రచన అన్నాడు పాల్కురికి సోమనాథుడు. ఆ సూత్రాన్ని అక్షరాలా పాటించినవాడు సత్యం శంకరమంచి. ఒక్క పేజీ నిడివిలోనే అద్భుతమైన కథాకథన శిల్పాన్ని సృజియించి, తెలుగు సాహిత్యజలధిని ఆశ్చర్యంలో ముంచివేసిన ఆధునిక రచయితను తలచుకుందాం. గుంటూరు జిల్లా అమరావతి చాపాడులో మార్చి 3వ తేదీ, 1937లో శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించాడు. 1987 వ సంవత్సరం మే 21వ తేదీ నాడు, యాభైఏళ్ళ నడి వయస్సులోనే అమరపురికి వెళ్ళిపోయాడు. అన్నింటిలోకి తలమానికం అమరావతి కథలు. ఇది 100 కథల సంపుటి. ఏ కథ కూడా ఒక్క పేజీకి మించదు. ఆ చిన్న స్థలంలోనే అద్భుతమైన భవనం నిర్మించిన ఘనత ఆయన సొత్తు. అమరావతి అతనికి బాగా తెలిసిన ఊరు. గడిపిన ఊరు. గాలి పీల్చిన ఊరు. నీరు తాగిన నేల. ఎంతోమంది మనుషులను, మనసులను చూసిన ఊరు. ఆ మట్టి వాసన, ఆ జ్ఞాపకాల నుంచే కథలు అల్లాలని ఎప్పుడో సంకల్పం చేసుకున్నాడు. మస్తిష్కాన్నే పుస్తకంగా చేసుకొని, గుండె గుడిలో కొన్ని కథలు అల్లుకున్నాడు. పురాణం సుబ్రహ్మణ్యశర్మ పూనికతో, వాటిని గుండె నుంచి తీసి, అక్షరబద్ధం చేశాడు. అవి చరిత్ర సృష్టించాయి. ఇంతటి కథకుడు మన తెలుగువాడు కావడం మన భాగ్యం. ఈ కథలు చదివితే తెలుగుదనం, తెలుగు సంస్కృతి, తెలుగు భాష చేరువవుతాయి. ఇటువంటి వారి కృషి వల్ల తెలుగు ఎప్పటికీ దూరమవదనే విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది.

# చిత్రోదయం

## హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్




వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.

## ఎన్టీఆర్ సినిమాకు డ్రాగన్ టైటిల్..?




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రీసెంట్ గా దేవర సినిమాతో సంచలన విజయాన్నిఅందుకు న్నా రు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేసిన సినిమా దేవర. దేవర సినిమా రిలీజ్ అయిన తర్వాత ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ లో ఉన్నారు. ఎక్కడ చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. రాజమౌళి సినిమా తర్వాత ఎక్కడ ఫ్లాప్ పడుతుందో అని అభిమానులు ఆందోళన పడ్డారు. కానీ దేవర సినిమా హిట్ అవ్వడంతో పాటు భారీ కలెక్షన్స్ కూడా సొంతం చేసుకుంది. గత ఏడాది సెప్టెంబర్ 27న దేవర సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకుంది.. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా దాదాపు రూ. 550కోట్ల వరకు కలెక్ట్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ వరుసగా సినిమాలను లైనప్ చేశారు. దేవర సినిమా రెండు భాగం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మొదటి భాగం విడుదలై బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఇప్పుడు సెకండ్ పార్ట్ కోసం చూస్తున్నారు ఫ్యాన్స్. అలాగే ఈ సినిమా తర్వాత బాలీవుడ్ లో వార్ 2లో నటిస్తున్నాడు తారక్. స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి ఈ సినిమాలో తారక్ నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాలో తారక్ నెగిటివ్ రోల్‌లో కనిపిస్తారని టాక్ వినిపిస్తుంది. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోనూ ఎన్టీఆర్ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. కేజీఎఫ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ప్రశాంత్ నీల్ ఆ తర్వాత సాలార్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. సలార్ సినిమాను ప్రశాంత్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నడు. ఇక ఈ సినిమాలతో పాటు ఎన్టీఆర్ తో సినిమాను కూడా అనౌన్స్ చేశాడు. ఈ సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఈ మూవీ పై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఎన్టీఆర్ డ్రాగన్ సినిమా గురించి ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఇప్పటికే డ్రాగన్ పేరుతో సినిమా రావడంతో ఇప్పుడు తమిళ్‌లో పేరు మార్చే అవకాశం ఉందా అని ప్రశ్నించగా.. డ్రాగన్ పేరుతో సినిమా వచ్చి హిట్ అవ్వడం ఆనందంగా ఉంది. ఎన్టీఆర్ డ్రాగన్ చాలా పెద్దది. డ్రాగన్ సినిమా హై వోల్టేజ్‌తో ఉంటుంది. ఇంటర్ నేషనల్ లెవల్ లో ఈ సినిమా విడుదలకానుంది. డ్రాగన్ సినిమా మొత్తాన్ని చుట్టేస్తుంది అని రవిశంకర్ అన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. దాంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు.

## నాలుగు పదుల వయస్సులో అందం తగ్గని ఖడ్గం హీరోయిన్



ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు.ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్ధన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు. అయితే సినిమాలకి కాస్త దూరంగా ఉంటున్న కిమ్ శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర ఫొటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ప్రస్తుతం కిమ్ శర్మ వయసు 44 ఏళ్ల వయస్సు ఉంటుందని, ఈ వయసులోనూ ఏమాత్రం చెరగని అందంతో అభిమానులను కట్టిపడేస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైన ఈ వయస్సులోను కిమ్ శర్మ ఇలా రెచ్చగొడుతుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

## వివి వినాయక్ ఆరోగ్యంపై క్లారిటీ



ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో సెలబ్రిటీలకి సంబంధించి జరుగుతున్న ప్రచారాలు అంతా ఇంతా కాదు. బ్రతికి ఉన్న వాళ్లని చంపేయడం, లేని పోని ఎఫైర్స్ అంటగట్టి వారి పరువున బజారున వేయడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన వివి వినాయక్ అనారోగ్యం గురించి ఇటీవలి కాలంలో అనేక ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. కొన్నేళ్ల క్రితం వినాయక్‌తో శీనయ్య అనే సినిమాను దిల్ రాజు అనౌన్స్ చేయగా, ఆ సినిమా కోసం వినాయక్ డైట్ మెయింటైన్ చేసి ఫిట్‌గా మారాడు. ఎందుకో అది అర్ధాంతరంగా ఆగిపోయింది. హీరోయిన్ సమస్య అని ఫిలిం నగర్ టాక్. ఇక శీనయ్య కోసం వినాయక్ లుక్ పూర్తిగా మారగా, ఆ సమయంలో అతని ఆరోగ్యం గురించి అనేక ప్రచారాలు సాగాయి. ఇక వినాయక్. కొంతకాలం క్రితం లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్నాడనే ఓ టాక్ నడిచింది. అంతేకాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వినాయక్‌ని పరామర్శించేందుకు ఏకంగా డైరెక్టర్ సుకుమార్, నిర్మాత దిల్ రాజు వెళ్లి మరీ పరామర్శించారని అన్నారు. ఆ సమయంలో జరిగిన తప్పుడు ప్రచారాలపై డైరెక్టర్ వివి వినాయక స్పందిస్తూ అవన్నీ ఫేక్ రూమర్స్ అని కొట్టి పారేశారు. ఇక ఇప్పుడు వివి వినాయక్ అనారోగ్యం పాలైనట్టు జోరుగా ప్రచారం సాగుతుండగా, దానిపై ఆయన టీమ్ స్పందించిది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, వినాయక్ ఆరోగ్యంగానే ఉన్నారని ఆయన టీమ్ పూర్తి వివరణ ఇచ్చింది. వివి వినాయక్ గురించి కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని వారు వాపోయారు. తప్పుడు వార్తలను ప్రచారం చేయకుండా, వాస్తవాలను తెలుసుకొని ప్రచారం చేయాలి అంటూ వారు తెలియజేశారు. అయితే వివి వినాయక్ ఆరోగ్యంగా ఉన్నాడని తెలిసి ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ టాప్ డైరెక్టర్‌గా రూపొందిన వినాయక్ దర్శకత్వంలో రూపొందిన దిల్, ఆది, ఠాగూర్, చెన్నకేశవరెడ్డి, అదుర్స్ కృష్ణ, అల్లుడు శీను వంటి సినిమాలు బాక్సాఫీస్ షేక్ చేసిన విషయం తెలిసిందే.

## మరింత షైన్ అవుతున్న వరుణ్..

### టాక్ ఆఫ్ ద టౌన్ గా నిలుస్తున్న చక్రవర్తి

గతేడాది కాలం నుంచి భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టాక్ ఆఫ్ ద టౌన్ గా నిలుస్తున్నాడు. వికెట్ల పంట పండిస్తూ దూసుకెళుతున్నాడు. ఇప్పటికే టీ20ల్లో తన సుస్థిరం చేసుకోగా, వన్డేల్లోనూ ఎంట్రీ బలంగా ఇచ్చాడు. తాజాగా న్యూజిలాండ్ తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అయితే టీ20లకు, వన్డేలకు బౌలింగ్ లో వైవిధ్యం చూపిస్తున్నట్లు పేర్కొన్నాడు. ముఖ్యంగా వన్డేల్లో ఒకే రకమైన వేరియేషన్ కు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నాడు. రెండు ఫార్మాట్లు వేర్వేరని, అందుకే భిన్న రకాలైన వేరియేషన్లను అమ్ముల పొదిలో ఉంచుకున్నానని పేర్కొన్నాడు. ఇక కివీస్ తో వరుణ్ చక్రవర్తిని తుదిజట్టులోకి తీసుకుంటారని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంచనా వేశాడు. అతని గెస్ ఫలించి వరుణ్ ఈ మ్యాచ్ లో ఆడాడు. అలాగే ఐదు వికెట్లతో సత్తా చాటి, ఆడిన తొలి ఐసీసీ వన్డే టోర్నీలోనే ఘనంగా తన ఎంట్రీ చాటుకున్నాడు. గతేడాది టీఎన్ పీఎల్ సందర్భంగా దిండిగుల్ జట్టుకు వీరిద్దరూ కలిసి ఆడారు. అప్పటి నుంచే వరుణ్ తో అశ్విన్ కు సాన్నిహిత్యం ఉంది. ఐసీసీ టోర్నీలో ఆడటంతోనే వరుణ్ ఎమోషనల్ అయ్యాడు. నిజానికి మూడేళ్ల కిందటే తను తొలిసారిగా ఐసీసీ టోర్నీ ఆడాడు. దుబాయ్ లో జరిగిన టీ20 ప్రపంచకప్ లో ఆడిన వరుణ్ కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ఆ టోర్నీలో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో విమర్శలు చెలరేగడంతో తను తెరమరుగయ్యాడు. ఆ తర్వాత జాతీయ జట్టులోకి రావడానికి మూడేళ్ల టైం పట్టింది. ఇక గతేడాది సౌతాఫ్రికా టూర్ నుంచి షైన్ అవుతున్న వరుణ్.. తన జోరుతో వన్డేల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చాడు. ఈ టోర్నీలో భారత్ తరపున అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన (5-42) తనదే కావడం విశేషం. ఓవరాల్ గా కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీ (5-42)తో కలిసి బెస్టింగ్ బౌలింగ్ లో తను సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇక కివీస్ తో మ్యాచ్ లో తను తొలుత గతం గుర్తుకొచ్చి, ఎమోషనల్ అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తదితరులు తన దగ్గరకొచ్చి ధైర్యం చెప్పారని చెప్పుకొచ్చాడు. డార్క్ హార్స్ గా బరిలోకి దిగిన వరుణ్ సత్తా చాటడంతో ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగే సెమీ ఫైనల్ కు జట్టు సెలెక్షన్ క్లిష్టంగా మారిపోయింది. కివీస్ తో మ్యాచ్ లో నలుగురితో ఆడిన ఫలితం రాబట్టిన టీమిండియా, అదే వ్యూహంతో బరిలోకి దిగాలని పలువురు సూచిస్తున్నారు. దీంతో హర్షిత్ రాణా మరోసారి రిజర్వ్ కు పరిమితమయ్యే అవకాశముంది. ఏదేమైనా అన్ని రంగాల్లో బలంగా ఉన్న టీమిండియా.. రేపటి మ్యాచ్ లో ఫేవరెట్ గా బరిలోకి దిగుతోంది. మరో సెమీస్ లో సౌతాఫ్రికాతో న్యూజిలాండ్ .. లాహోర్లో తలపడనుంది.



# ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే





పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.

# ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ హీరోతో నటించను



దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లో నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.

# క్రీడోదయం

## హ్యాట్రిక్ విజయాలతో జోష్ లో టీమ్ఇండియా

- ఆస్ట్రేలియాతో సమరానికి భారత్ సిద్ధం
- బలంగా టీమ్ఇండియా బ్యాటింగ్ విభాగం!
- తొలి సెమీఫైనల్‌లో ఇరుజట్లు అమీతుమీ
- పలు మార్పులతో బరిలోకి భారత్
- కేఎల్ రాహుల్‌ను ఉద్వాసన పలికే అవకాశం
- రిషబ్ పంత్‌కు అవకాశం ఇవ్వనున్న మేనేజ్మెంట్
- దుబాయ్ వేదికగా నేడు మ్యాచ్



ఐసీసీ టోర్నీల నాకౌట్ మ్యాచ్‌ల్లో ప్రధాన అడ్డంకిగా నిలిచే ఆస్ట్రేలియా జట్టుతో భారత్ మరోసారి సమరానికి సిద్ధమవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్‌లో దుబాయ్ వేదికగా ఇరుజట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. గత రికార్డులు చూస్తూ టీమ్?ఇండియాపై ఆస్ట్రేలియాదే పైచేయిగా ఉంది. ఐసీసీ ఈవెంట్ల నాకౌట్ మ్యాచ్‌ల్లో చివరిసారిగా 2011 ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ నెగ్గింది. 2015 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్, 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్, అదే ఏడాది వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ తుదిపోరులో కంగారూల చేతిలో టీమ్ఇండియా ఓటమిపాలైంది. ఈసారి బలమైన స్పిన్ బౌలింగ్‌తో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టాలని భారత్ యోచిస్తోంది. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి ప్రధాన ఆటగాళ్లు లేకపోయినా ఈ టోర్నీలో ఆస్ట్రేలియా జట్టు బలంగానే కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌పై 350కిపైగా భారీ లక్ష్యాన్ని ఛేదించింది. గ్రూప్ స్టేజ్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్ఇండియా జోష్ మీదుంది. న్యూజిలాండ్‌పై ఓ మోస్తరు లక్ష్యం నిర్దేశించి మరీ కివీస్‌ను ఓడించింది. టోర్నమెంట్‌కు ముందు జట్టులో ఐదుగురు స్పిన్నర్లను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అదే స్పిన్ విభాగం జట్టుకు అండగా నిలుస్తోంది. దుబాయ్‌లోని స్లో పిచ్‌లపై మాస్టర్ స్ట్రోక్‌గా నిలుస్తోంది. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు దుబాయ్‌లోనే ఆడుతుండటం కూడా పిచ్ పరిస్థితులపై అవగాహన కలిగేలా చేసి టీమ్ఇండియాకు కలిసి వస్తోంది. న్యూజిలాండ్‌పై నలుగురు స్పిన్నర్లను ఆడించాలని తీసుకున్న నిర్ణయం భారత్‌కు అనుకూలాంశంగా మారింది. ఆ మ్యాచ్‌లో స్పిన్నర్లు 9 వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లతో సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో జరిగే సెమీఫైనల్‌లో



కూడా నలుగురు స్పిన్నర్లతో భారత్ బరిలోకి దిగుతుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. ఆస్ట్రేలియా జట్టులో మాత్రం ఆడం జంపా ఒక్కడే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఉన్నాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్ పార్ట్‌టైమర్లుగా సేవలందించనున్నారు. ఆస్ట్రేలియా బౌలర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లకు 352 పరుగులు, అఫ్గానిస్థాన్ బ్యాటర్లకు 273 పరుగులు సమర్పించుకున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాతో కూడిన భారత బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్‌ను కట్టడి చేయడంపైనే భారత బౌలర్లు ప్రధానంగా దృష్టిసారించాల్సి ఉంది. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి పేసర్లు లేకపోవడం వల్ల ఆ జట్టు ఫాస్ట్ బౌలింగ్ బలహీనంగా మారింది. వీరంతా గాయాల కారణంగా టోర్నీకి ముందే దూరమయ్యారు. స్పెన్సర్ జాన్స్, నాథన్ ఎల్లిస్, డ్వారిషూస్ ఉన్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో వారికి అనుభవం తక్కువ. అయితే ఆస్ట్రేలియాకు బ్యాటింగే ప్రధాన బలం. భారత్‌పై దూకుడుగా ఆడే ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వచ్చాడు. మిడిలార్డర్‌లో లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కేరీ అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లు. ఫామ్ లేక ఇబ్బంది పడిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా బ్యాట్ ఝుళిపించడం మొదలుపెట్టాడు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఫామ్‌తో సంబంధం లేకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు రాబట్టగలిగే క్లాస్ ఆటగాడు. ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆ రోజు ఎవరు బాగా ఆడితే వారికే విజయం వరిస్తుంది. ఇందుకు గత వన్డే ప్రపంచకప్ ఫైనలే ప్రత్యక్ష ఉదాహరణ. అప్పటివరకు వరుసగా పది మ్యాచుల్లో గెలిచి ఫైనల్‌కు వచ్చిన టీమ్ఇండియాను ఆసీస్ ఓడించింది. స్వదేశంలో జరిగినప్పటికీ భారత్ పరాజయం పాలైంది. ఐసీసీ టోర్నీలంటే పూర్తి శక్తిసామర్థ్యాలను ప్రదర్శించి ఆడటం ఆస్ట్రేలియా ప్రత్యేకత. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలంటే ముందుగా ఆస్ట్రేలియా అనే అడ్డంకిని టీమ్ఇండియా అధిగమించాలి. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్స్?కు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. గ్రూప్? స్టేజ్?లో అఫ్గానిస్థాన్?తో మ్యాచ్?లో గాయపడిన ఆల్?రౌండర్? మ్యాథ్యూ షార్ట్ రిప్లేస్?మెంట్?ను అనౌన్స్? చేసింది. సెమీఫైనల్?లో షార్ట్ స్థానాన్ని 23ఏళ్ల కూపర్ కొనొలీ భర్తీ చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా ప్రకటించింది. లెఫ్ట్ ఆర్మ్? స్పిన్ ఆల్?రౌండర్? అయిన కూపర్ 2024లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటివరకూ 1 టెస్టు, 3 వన్డే, 2 టీ20 మ్యాచ్?ల్లో ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. దుబాయ్ పిచ్? స్పిన్?కు అనుకూలిస్తుండడం వల్ల ఆసీస్ కూపర్? వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాగా, తొలి సెమీస్?లో ఆస్ట్రేలియా, భారత్?ను ఢీ కొట్టనుంది. ఇరుజట్ల మధ్య దుబాయ్ వేదికగా మార్చి 4న ఈ మ్యాచ్? జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు చూడవచ్చు. ఓపెనింగ్ గురించి మాట్లాడుకుంటే, కెప్టెన్, వైస్ కెప్టెన్ జోడీ మరోసారి కనిపిస్తుంది. రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ టీం ఇండియా తరపున ఓపెనింగ్‌లు చేయనున్నారు. ఆ తర్వాత, మూడవ స్థానంలో విరాట్ కోహ్లీ, నాలుగో స్థానంలో శ్రేయాస్ అయ్యర్ ప్లేయింగ్ ఎలెవన్‌లో భాగమవుతారు. ఈసారి, ఐదవ స్థానంలో మార్పు కనిపిస్తుంది. కేఎల్ రాహుల్‌ను తొలగించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ సిరీస్ నుంచి అతనికి నిరంతర అవకాశాలు లభించాయి. కానీ, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతన్ని తొలగించి, రిషబ్ పంత్‌కు అవకాశం ఇవ్వవచ్చు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్లుగా ఆడుతున్నారు. కుల్దీప్ యాదవ్‌ను తొలగించే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను వికెట్లు తీసుకున్నాడు. కానీ, అతను చాలా ఖరీదైనవాడని నిరూపించుకున్నాడు. సెమీ-ఫైనల్స్‌కు అతన్ని తొలగించి, హర్షిత్ రాణా లేదా అర్ష్‌దీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. వరుణ్ చక్రవర్తి మూడో స్పిన్నర్‌గా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటాడు. న్యూజిలాండ్‌పై 5 వికెట్లు పడగొట్టడం ద్వారా, అతను జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఆ తర్వాత, మహ్మద్ షమీ కూడా ఆడుతున్నట్లు కనిపిస్తుంది.

భారత తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ/ హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తీ.

ఆస్ట్రేలియా జట్టు : స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, కూపర్ కొనొలి, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, తన్వీర్ సంఘ, ఆడమ్ జంపా

## సెమీస్ లో టీమిండియా ఫేవరెట్ గా బరిలోకి దిగుతుంది

**ఒకే వేదికపై మ్యాచ్‌లు ఆడటం చాలా ప్లస్ పాయింట్**

**దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయం**

దుబాయ్ లో మంగళవారం జరిగే సెమీస్ లో టీమిండియా ఫేవరెట్ గా బరిలోకి దిగుతుందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే ఈ వేదికపై మూడు మ్యాచ్ లు ఆడిన టీమిండియాకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉందని చెప్పుకొచ్చాడు. భద్రతా కారణాల వల్ల టీమిండియా.. మెగా టోర్నీలో హైబ్రీడ్ మోడల్లో ఆడుతోంది. దుబాయ్ లోనే మూడు లీగ్ మ్యాచ్ లు ఆడిన భారత్.. ఆసీస్ తో సెమీస్ కు కూడా అక్కడే ఆడనుంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ మ్యాచ్ ను కూడా దుబాయ్ లోనే ఆడుతుంది. ఈ నేపథ్యంలో ఒకే వేదికపై మ్యాచ్ లు ఆడనుండటంతో టీమిండియాకు అది లాభదాయకంగా మారిందని గావస్కర్ చెప్పుకొచ్చాడు. మెగాటోర్నీలో భారత్ మాత్రమే మూడింటికి మూడు గెలిచి అజేయంగా నిలిచింది. ఈ క్రమంలో సెమీస్ లో అడుగుపెట్టి, ఆసీస్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక ఈ సెమీస్ కు మ్యాచ్ కు ముందు భారత్ కు గావస్కర్ ఒక సలహా ఇచ్చాడు. ఈ పిచ్ పై టాస్ గెలిస్తే ఛేజ్ చేయాలని టీమిండియాకు గావస్కర్ సూచించాడు. ప్రత్యర్థి జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు పెద్దగా లేరని, అలాగే వారి ప్రీమియర్ బౌలర్లు కూడా అందుబాటులో లేరని గుర్తు చేశాడు. కెప్టెన్



పాట్ కమిన్స్, జోష్ హేజిల్ వుడ్, మిషెల్ స్టార్క్ గాయాలతో మెగాటోర్నీకి దూరమయ్యారు. వీళ్ల స్థానంలో అంతగా అనుభవం లేని ముగ్గురు పేసర్లు ఆడుతున్నారు. ఆడం జంపా రూపంలో మాత్రమే వారికి ఒక స్పిన్నర్ అందుబాటులో ఉన్నాడు. దీంతో ముందుగా బౌలింగ్ చేసి ఛేజ్ చేస్తేనే భారత్ కు లాభిస్తుందని పేర్కొన్నాడు. ఇక న్యూజిలాండ్ తో మ్యాచ్ లో ఆడిన జట్టుతోనే సెమీస్ లో బరిలోకి దిగాలని సూచించాడు. టీమిండియాతో జరిగిన మ్యాచ్ లో 250 పరుగుల ఛేదన అసాధ్యమేమీ కాదని, భారత స్పిన్నర్లు రాణించి, జట్టుకు విజయాన్ని అందించారని గావస్కర్ గుర్తు చేశాడు. స్పిన్నర్లకు తొలుత మద్దతు లభించలేదని, రోలింగ్ చేశాక, లభించిన సపోర్టుతో స్పిన్నర్లు చెలరేగి పోయారని ప్రశంసించాడు. ఇక సెమీస్ కు జట్టులో మార్పులేమీ చేయవద్దని సూచించాడు. ఐసీసీ చాంపియన్స్ టోర్నీ ముగింపు దశకు వచ్చింది. కేవలం మూడు మ్యాచ్ లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మంగళవారం దుబాయ్ లో ఆసీస్ తో టీమిండియా, బుధవారం సౌతాఫ్రికాతో న్యూజిలాండ్ తలపడనున్నాయి. ఫైనల్ మ్యాచ్ ఆదివారం (మార్చి 9న) జరుగుతుంది. 2002, 2013లో రెండుసార్లు మెగాటోర్నీని నెగ్గిన టీమిండియా.. 2017 ఫైనల్లో మాత్రం పాకిస్థాన్ చేతిలో ఓడిపోయింది. ఇందుకు ప్రతీకారంగా ఈ ఎడిషన్ లో జరిగిన లీగ్ మ్యాచ్ లో 6 వికెట్లతో ఓడించి, ఏకంగా టోర్నీ నుంచే సాగనంపింది. ఈసారి కప్పు కొట్టి మూడోసారి ఈ టోర్నీని నెగ్గిన తొలి కంట్రీగా ఆవిర్భవించాలని భారత్ భావిస్తోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609